RNI Reg-No. APTEL/2005/15854

# నేటి మనదేశమ్

తెలుగు దినపత్రిక

NETIMANADESAM TELUGU DAILY

Simultaneously published from Visakhapatnam, Vijayawada, Tirupati & Hyderabad

Website : https://netimanadesam.com/

సంపుటి : 21 సంచిక : 20 విశాఖపట్నం సంపాదకులు : కె.ఎస్.రంగశాయి మంగళవారం 24-02-2026 పేజీలు :8 వెల : రూ.1-00

## వికసిత బెంగాల్ బాధ్యత నాది

# బెంగాల్ ప్రజలకు ప్రధాని బహిరంగ లేఖ



- ఆందోళన కలిగించేలా బెంగాల్లో చొరబాట్లు
- బంగారు బంగ్లా కలలు సాకారం చేసుకుందాం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23 :** పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు త్వరలో జరుగనున్న వేళ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బెంగాల్ ప్రజలకు బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితిపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మరి కొద్ది నెలరోజుల్లో బెంగాల్ భవితను నిర్ణయించే కీలక ఎన్నికలు జరుగ నున్నాయని, భావితరాల భవిష్యత్తును నిర్ణయించే ఈ ఎన్నికల్లో ప్రజలు వివేకవంతమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. బంగారు బంగ్లా కలల సాకారానికి తాను భరోసా ఇస్తున్నానని అన్నారు. జై మహాకాళి' అంటూ ప్రధాని తన లేఖను ప్రారంభించారు. 'మరి కొద్ది నెలల్లోనే బెంగాల్ భవిష్యత్తు నిర్ణయం కోబోతోంది. మీరు తీసుకునే తెలివైన నిర్ణయం పైనే భావితరాల భవిష్యత్తు, దిశానిర్దేశర ఆధారపడి ఉంటుంది. సోనార్ బంగ్లా కోసం యువకులు, పెద్దలు, మహిళలు కన్న కలలు కల్లలుగా మిగిలిపోతున్న పరిస్థితి ఇవాళ ఉంది. వారి బాధలు నన్ను కలిచివేస్తున్నాయి. ఇందుకోసం హృదయపూర్వకంగా ఒక తీర్మానం చేసుకున్నాను. వికసత్ బంగ్లా సాధనకు నిర్ణయం తీసుకున్నాను' అని ఆ లేఖలో మోదీ పేర్కొన్నారు. గత 11 ఏళు ్లగా దేశ ప్రజల ఆశీస్సుల బలంతో ప్రజాసంక్షేమానికి, దేశ సర్వతోముఖాభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం పాటుపడిందని, రైతుల సంక్షేమం నుంచి యవత కలల సాకారం, మహిళా సాధికారత వరకూ కృషి చేసిందని చెప్పారు.

తరువాయి 2లో..

## రాజమహేంద్రవరం ఘటన..

# మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు

## సీఎం చంద్రబాబు



**అమరావతి, ఫిబ్రవరి 23 నేటి మనదేశమ్ :** రాజమహేంద్ర వరం లోని చౌడేశ్వరి నగర్, స్వరూప్ నగర్‌లో స్థానికులు అస్వస్థతకు గురైన ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు అసెంబ్లీలో ప్రకటన చేశారు. ఈ ఘటన చాలా బాధాకరమన్నారు. లాలాచెరువు ప్రాంతంలో నలుగురు చనిపోయారని.. ఎనిమిది మంది ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని చెప్పారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామన్నారు. వరలక్ష్మి డెయిరీకి చెందిన కల్తీ పాల వల్లే పలువురు అస్వస్థతకు గురైనట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయిందని పేర్కొన్నారు. సెక్షన్ 194 కింద బాధ్యులపై కేసు నమోదు చేశామన్నారు.


**భావితరాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి**

సామాజిక సమానత్వం అనే లక్ష్యం కోసం ఎన్డీయే కూటమి ప్రభుత్వం పని చేస్తోందని సీఎం చంద్రబాబు అన్నారు. సంక్షేమ బడ్జెట్ కేటాయింపులపై ఆయన మాట్లా

తరువాయి 2లో..

# సత్ప్రవర్తన ఖైదీలకు క్షమాభిక్ష

- ప్రభుత్వం సానుకూలంగా ఉందన్న హోంమంత్రి
- జైళ్లు, సంస్కరణల చట్టం సవరణపై బిల్లుపై అనిత



బడ్జెట్ సమావేశాలు ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా జైళ్లు, సంస్కరణల చట్టం సవరణపై బిల్లును అసెంబ్లీలో హోంమంత్రి అనిత ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లా డుతూ.. ఖైదీల సంస్కరణల కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. కేంద్రం తెచ్చిన చట్టం మేరకు ఇక్కడ కూడా సంస్కరణలు అమలు

**అమరావతి, ఫిబ్రవరి 23 నేటి మనదేశమ్ :** జైలులోని ఖైదీలకు క్షమాభిక్ష విషయంలో కూటమి ప్రభుత్వం సానుకూలంగా ఉందని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. సోమవారం 8వ రోజు అసెంబ్లీ చేస్తున్నా మన్నారు. ఖైదీలు జైలులో ఉండి చదువుకునేలా అవకాశాలను మెరుగు పరుస్తు న్నామని చెప్పారు. ఖైదీల్లో పరివర్తన తీసుకు రావటం కోసం చట్టంలో మార్పులు తీసుకు రావాల్సిన అవసరం

తరువాయి 2లో..

## క్రికెట్ మ్యాచ్ చూస్తానంటే..

# జగన్‌కూ టికెట్ తీసుకుంటా: లోకేశ్




**అమరావతి, ఫిబ్రవరి 23 నేటి మనదేశమ్ :** రాష్ట్ర మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ హెరిటేజ్‌పై ఫేక్ ప్రచారం చేశారని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందపూరు డెయిరీకి హెరిటేజ్‌కు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కానీ బొత్స ఇంద్రపూర్ డెయిరీకి.. హెరిటేజ్ కో కంపెనీ అని అసత్య ప్రచారం చేశారని ధ్వజమెత్తారు. అంత సీనియర్ నేతకు కో కంపెనీ అనే పదం ఉండదనే విషయం తెలియదా? అని నిలదీశారు. ఆయన ఇప్పటికైనా ఇందపూరు డెయిరీ హెరిటేజ్ కో ప్యాకర్ మాత్రమేనని తెలుసుకోవాలని చెప్పుకొచ్చారు. హెరిటేజ్ లిస్టెడ్ కంపెనీ అని.. తమ మీద సెబీకి కూడా జగన్ అండ్ కో ఫిర్యాదు చేశారని ప్రస్తావించారు.

**జగన్‌కి క్రికెట్ మ్యాచ్ టికెట్ కూడా తీసుకుంటా..**

వాటికి సంబంధించి ఏమైనా ఆధారాలు ఇచ్చారా? నిరూపించారా.? అని వైసీపీ నేతలపై మంత్రి లోకేశ్ ప్రశ్నల వర్షం కురిపించారు. కిలో నెయ్యి రూ.360లకు ఎక్కడ దొరుకుతుందో నిరుపించాలని వైసీపీ నేతలకు సవాల్ విసిరారు. కిలో రూ.360లకు దొరుకుతుంటే అది కల్తీ నెయ్యి మాత్రమే అవుతుందని చెప్పు

తరువాయి 2లో..

## ఏపీలో ప్రారంభమైన

# ఇంటర్ పరీక్షలు

- పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- గంటముందే కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు



**అమరావతి, ఫిబ్రవరి 23 నేటి మనదేశమ్ :** రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయం 9:00 గంటలకు ఈ పరీక్షలు ప్రారంభమయ్యాయి. పరీక్ష సమయానికి ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతిం చబోమని ఇప్పటికే ఇంటర్మీడియట్ బోర్డు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో విద్యార్థులంతా పరీక్ష ప్రారంభ సమయం కంటే దాదాపు గంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. రాష్ట్రంలో ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు మొత్తం 10,57,899 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. మొదటి సంవత్సరం పరీక్షకు 5,31,275 మంది విద్యార్థులు హాజరయ్యారు. రేపటి నుంచి అంటే మంగళవారం నుంచి మొదలయ్యే ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 5,26,264 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ పరీక్షల కోసం1,537 కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు సహా ఎలాంటి గాడ్జెట్‌లకు అనుమతి లేదని ఇప్పటికే విద్యార్థులకు బోర్డు స్పష్టం

- మిగతా 2లో..

# రాజమండ్రిలో పాలకల్తీతో కిడ్నీ ఫెయిల్యూర్


- ఇప్పటికే నలుగురు మృతి.. మరో నలుగురి పరిస్థితి విషమం
- పాలవ్యాపారి గణేశ్ అరెస్ట్.. పరీక్షలకు పాల నమూనాలు



వార్త.. 2 లో

# అనూరియా వ్యాధిపై ఇంటింటి సర్వే

- 73 శాంపిల్స్ సేకరించి పరీక్షలకు అందచేత
- నలుగురు మృతి.. 12 మంది ఆస్పత్రుల్లో చికిత్స
- అధికారులతో కలసి సమీక్షించిన కలెక్టర్ కీర్తి



**రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 23 నేటి మన దేశమ్) :** అనూరియా వ్యాధితో రాజమహేంద్ర వరంలో ఆసుపత్రుల్లో మరణించిన వారి సంఖ్య నాలుగుకు చేరిందని జిల్లా కలెక్టర్ చేకూరి కీర్తి వెల్లడించారు. నగరంలోని వివిధ ప్రైవేట్ ఆసుపత్రుల్లో 12 మంది చికిత్స పొందుతున్నారని ఆమె తెలిపారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఇంటింటా సర్వే నిర్వహించి 73 శాంపిల్స్ సేకరించామని వివరించారు. అలాగే పాల వ్యాపారికి చెందిన 42 గేదెల నుంచి పాలు సేకరించి.. ఆ శాంపిల్స్‌ను కూడా హైదరాబాద్ ల్యాబొరేటరీలకు పంపామన్నారు. రాజమహేంద్రవరంలో చోటు చేసుకున్న

తరువాయి 2లో..

## పొరపాట్లకు తావులేకుండా

# పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ

- సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్




**విశాఖపట్నం, ఫిబ్రవరి 23 నేటి మన దేశమ్) :** మార్చిలో నిర్వహించనున్న ఎస్ఎస్-సీ పబ్లిక్ పరీక్షలను అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, పరీక్షల నిర్వహణలో చిన్న పొరపాటుకు కూడా అవకాశం లేకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. పరీక్షలు మార్చి 16 నుంచి

తరువాయి 2లో..

# కల్తీ పాల ఘటన

- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

## వైఎస్.జగన్



**తాడేపల్లి (గుంటూరు) ఫిబ్రవరి 23, నేటి మనదేశమ్) :** రాజమహేంద్రవరంలో కల్తీ పాలు తాగి ఐదుగురు మృతి చెందిన ఘటనపై వైసిపి అధినేత వైఎస్.జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు

తరువాయి 2లో..

# కల్తీ నెయ్యి వ్యవహారం..

## సుబ్రహ్మణ్యస్వామి పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీం



**దిల్లీ, ఫిబ్రవరి 23 :** మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామికి సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. తిరుమలకు కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారంపై ఏపీ ప్రభుత్వం ఏకసభ్య కమిషన్‌ను నియమించడాన్ని సవాల్ చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ ఓవర్ లాపింగ్ కిందకు రాదని.. పరిపాలనాపరమైన లోపాల గుర్తింపునకు ఏర్పాటు చేసిందని సీజేఐ ధర్మాసనం పేర్కొంది.

తరువాయి 2లో..

మొదటిపేజీ తరువాయి...

## రాజమహేంద్రవరం మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు
## సీఎం చంద్రబాబు

డుతూ.. రాజకీయంగా కూడా వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యం కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. " సంక్షేమం విషయంలో సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ చేశాం. ఆటోకార్మికులు, మత్స్యకారులు, చేనేతలకు కూడా మేలు చేశాం. నిత్యావసర సరకులు కూడా సక్రమంగా అందించేలా సాంకేతికత సాయం తీసుకున్నాం. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల కోసం కేటాయింపులు ఎక్కువ చేశాం. బడ్జెట్ కేటాయింపులు అమలు చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తాం. స్వర్ణాంధ్ర 2047 విజన్‌లో భాగంగా తలసరి ఆదాయం రూ.3 లక్షల నుంచి రూ.54 లక్షలకు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నాం. భావితరాల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించాం. అంగన్‌వాడీ నుంచి స్కూళ్లు, కాలేజీల వరకు మంచి విద్య, వైద్యం అందించేలా చర్యలు తీసు కున్నాం. పేద వర్గాల ఆదాయం పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారించాం" అని అన్నారు. పీ4 ద్వారా ఆర్థిక అసమానతలు తొలగించటానికి చర్యలు తీసుకుంటున్నట్లు చంద్రబాబు వివరించారు. "10లక్షల బంగారు కుటుంబాలని లక్షమంది మార్గదర్శులు దత్తత తీసుకున్నారు. నిరంతరం పర్యవేక్షిస్తేనే ఏ కార్యక్రమమైనా ఫలితాల నిస్తుంది. అట్టడుగున ఉన్న పేద వర్గాలను కూడా ఆదుకునేలా పీ4 ప్రణాళికలు రూపొందించాం. పూట గడవని పేదవారిని పైకి తీసుకురావడంపై అందరూ ఆలోచించాలి. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని ప్రధాని నిర్దేశించారు. ఈ లక్ష్యాలు సాధించాలంటే పేదరికం ఉండకూడదు. కొన్ని బీసీ వర్గాల నుంచి ఎస్సీ, ఎస్టీల్లో చేర్చాలనే డిమాండ్లను కూడా పరిశీలిస్తున్నాం. ఎస్సీ వర్గీకరణ తీసుకొచ్చి దామాషా ప్రకారం రిజ ర్వేషన్లు కల్పించిన ఘనత ఎన్డీయే ప్రభు త్వానిది. మైనార్టీ వర్గాలకు కూటమి ప్రభుత్వం రక్షణ కల్పించింది" అని చంద్రబాబు తెలిపారు.

## సత్ప్రవర్తన ఖైదీలకు క్షమాభిక్ష

ఉందన్నారు. మహిళా ఖైదీల పిల్లల కోసం జైలులో ప్రత్యేకంగా అంగన్‌వాడీ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఖైదీల నేర చరిత్ర, ప్రవర్తన ఆధారంగా కేటగిరీలుగా విభజిస్తామని పేర్కొన్నారు. ఖైదీలు మారేందుకు, మానసిక పరివర్తన తెచ్చేలా ఓపెన్ ఎయిర్ జైళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఖైదీలు.. వ్యవ సాయంతో పాటు ఇతర వృత్తులు నిర్వహించేలా చర్యలు చేపడతామన్నారు. ఇక ఈ బిల్లుపై చర్చలో పొన్నూరు ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. జైళ్ల శాఖ ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ చట్టంలో ప్రస్తావన లేదన్నారు. జైళ్లలో ఖైదీల సంఖ్య పెరిగినా సౌకర్యాలు మాత్రం పెరగటం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. జైళ్ల శాఖలో 30 శాతం సిబ్బంది పోస్టులు ఖాళీగానే ఉన్నాయని వివరించారు. జైళ్లలో మహిళా సిబ్బంది కొరత చాలా ఎక్కువగా ఉందని గుర్తు చేశారు. అండర్ ట్రయల్ ఖైదీలు న్యాయ సహాయం లేకపోవడంతో జైళ్లలోనే ఉండిపోతున్నారని గుర్తు చేశారు. చిన్న చిన్న కేసుల్లో రిమాండ్ ఖైదీలుగా ఉన్న వారి సత్ ప్రవర్తన ఆధారంగా బయటకు పంపించాలన్నారు. ఖైదీలు జైలు నుంచి బయటకు వచ్చాక జనజీవన స్రవంతిలో కలిసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. వైసీపీ ప్రభుత్వంలో తాము సైతం జైలుకు వెళ్లాల్సి వచ్చిందని చెప్పారు. జీవిత ఖైదు పడిన ఖైదులు 60 ఏళ్లు వయసు దాటిన వారికి క్షమాబిక్ష ప్రసాదించాలంటూ ప్రభుత్వానికి సూచించారు. క్షమాబిక్ష కోసం జైళ్లలోని చాలామంది ఖైదీలు ఎదురు చూస్తున్నారన్నారు. ఆ తర్వాత జైళ్లు, సంస్కరణల చట్టం సవరణ బిల్లును శాసనసభ ఆమోదించింది.

## వికసిత బెంగాల్ బాధ్యత నాది
## బెంగాల్ ప్రజలకు ప్రధాని బహిరంగ లేఖ

**తరువాయి... :** 'జన్-ధన్ యోజన'తో పశ్చిమబెంగాల్‌లోని సుమారు 5 లక్షల మందికి బ్యాంకు అకౌంట్లు తెరిచామని, స్వచ్ఛభారత్ అభియాన్ కింద 85 లక్షల టాయిలెట్లను రాష్ట్రంలో నిర్మించామని చెప్పారు. చిన్న వ్యాపారులు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు రూ.2.82 లక్షల కోట్లు రుణాలిచ్చామని, 56 లక్షల మంది సీనియర్ సిటిజన్లకు అటల్ పెన్షన్ యోజన కింద లబ్ధి చేకూర్చామని,...

ఉజ్వల్ యోజన కింద కోటికి పైగా ఎల్పీజీ కనెక్షన్లు ఇచ్చామని చెప్పారు. 'కిసాన్ సమ్మాన్ నిధి' ద్వారా 52 లక్షల మంది రైతులకు నేరుగా ఆర్థిక సాయం అందించామని వివరించారు. 'నేతాజీ సుభాష్ చంద్రబోస్ పుట్టిన గడ్డలో ఇవాళ అక్రమ చొరబాట్లు, మహిళలపై హింసాత్మక ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. రబీంద్రనాథ్ ఠాగూర్ కలలు కన్న సోనార్ బంగ్లా ప్రమాదంలో పడింది. ఇవాళ బెంగాల్ పూర్వ గౌరవాన్ని పునరుద్ధరించాలి. మార్పు అనివార్యం. బెంగాల్ అభివృద్ధి ప్రయాణంలో అంతా కలిసిరావాలి. 2026లో వికసిత్ వెస్ట్ బెంగాల్ కోసం ప్రతినబూనుదాం' అని మోదీ ఆ లేఖలో విజ్ఞప్తి చేశారు.

## క్రికెట్ మ్యాచ్ చూస్తానంటే..
## జగన్‌కూ టికెట్ తీసుకుంటా
## - నారా లోకేశ్

కొచ్చారు. మామూలుగా మార్కెట్‌లో కిలో నెయ్యి రూ.1000ల పైన ఉందని తెలిపారు. జగన్‌మోహన్ రెడ్డి హయాంలోని ఐదేళ్లలో సాక్షి, భారతి సిమెంట్స్‌కు ప్రభుత్వం నుంచి రూ.1000 కోట్ల లబ్ధి పొందారని ఆరోపించారు. తాము ఇన్ని సంవత్సరాల్లో ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం నుంచి తీసుకోలేదని స్పష్టం చేశారు. క్రికెట్ మ్యాచ్‌లో ఇండియా ఫైనల్స్‌కు వెళ్తే ఆ మ్యాచ్ చూసేందుకు తప్పనిసరిగా వెళ్తానని తెలిపారు. అవసరమైతే జగన్ రెడ్డి వస్తానంటే ఆయనకు కూడా తానే టికెట్ తీసుకుంటానన్నారు.

సభను ఎందుకు అడ్డుకుంటారు.. : శాసనమండలి సజావుగా జరగాలనుకున్న వైసీపీ సభ్యులు.. నాలుగు రోజులుగా ఎందుకు అడ్డుకుంటారని లోకేశ్ ప్రశ్నించారు. ఇప్పుడు బడ్జెట్ మీద చర్చ కావాలని శాసనమండలిలో వైసీపీ సభ్యులు అడగటం ఏమిటని నిలదీశారు. ఈ విషయం శాసనమండలి సమావేశాలను అడ్డుకున్నప్పుడు వైసీపీ సభ్యులకు తెలియదా? అని నిలదీశారు.

ఎన్నికల్లో మెజారిటీ రావాలి.. : తెలుగుదేశంలో జూనియర్లు, సీనియర్ల మధ్య పూర్తి సమన్వయం ఉందని లోకేశ్ స్పష్టం చేశారు. టీడీపీలో తనతో సహా అందరూ నేతలకు కూడా ఎన్నికల్లో మెజారిటీ రావాలని సూచించారు. అప్పుడు మాత్రమే మనం పార్టీనీ సంస్థాగతంగా బలోపేతం చేసుకోగలమని దిశానిర్దేశం చేశారు.

యువగళం సమయంలో తాను అందరినీ కలిసేవాడినని.. రెండేళ్ల గ్యాప్ వచ్చిందని ప్రస్తావించారు. అందుకే మళ్లీ నేతలు, వారి కుటుంబ సభ్యులతో భేటీ అవుతున్నానని తెలిపారు. అక్కడ అసలు రాజకీయాలు చర్చించడం లేదని మంత్రి లోకేశ్ చెప్పుకొచ్చారు.

## కల్తీ పాల ఘటన
### - బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి
### వైఎస్.జగన్

**తరువాయి :** కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ' కల్తీ పాలు తాగి ఇప్పటికే ఐదుగురు మృతి చెందడం, మరికొందరు తీవ్ర అస్వస్థతకు గురి కావడం విచారకరం. ఆహార భద్రతపై నిర్లక్ష్యం కారణంగా ప్రజల ప్రాణాలకే ముప్పు ఏర్పడింది. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం. ' అని పేర్కొన్నారు. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నవారికి అత్యుత్తమ వైద్యసేవలు అందేలా చూడాలని, వారి ఆరోగ్య పరిస్థితిపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని ప్రభుత్వాన్ని కోరారు. వైద్య ఆరోగ్యశాఖ ఈ ఘటనపై తక్షణమే దృష్టి సారించి, బాధితులకు సమగ్ర వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే నిపుణుల బృందాలను నియమించాలని సూచించారు. అలాగే, మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## అనూరియా వ్యాధిపై ఇంటింటి సర్వే

**తరువాయి... :** అనూరియా అంటే మూత్రం నిలిచిపోవడంపై జిల్లా ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఈ ఘటనకు సంబంధించిన అంశాలను ఉన్నతాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారికి కీలక ఆదేశాలు జారీ చేశారు. ÷ాజమహేంద్రవరంలోని లాలా చెరువు సమీపంలోని చౌడేశ్వరినగర్ పరిసర ప్రాంతాల్లో ఫిబ్రవరి 15 నుంచి పలువురు వాంతులవడం, మూత్ర విసర్జన కాకపోవడం, కడుపు ఉబ్బరం తదితర సమస్యలతో బాధపడుతున్నారు. ఈ రకమైన కారణాలతో 14 మంది నగరంలోని వివిధ ఆసుపత్రుల్లో చేరారు. వీరిలో బి.కనకరత్నం (76), తాడి కృష్ణవేడి(75) ఇప్పటికే మృతిచెందారు. వ్యాధికి గురైన వారిలో 60 ఏళ్లు పైబడిన వారే అధికంగా ఉన్నారు. 5 నెలల శిశువుతో పాటు మూడేళ్ల బాలుడు కూడా ఉన్నారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అనారోగ్యానికి గురవడంతో వారు అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. అయితే అనూరియా వ్యాధి బారినపడిన వారందరికి ఒకే వ్యక్తి పాలు సరఫరా చేస్తున్నట్లు వైద్యధికారులకు బాధితులు వెల్లడించారు. దీంతో పాల కల్తీ జరిగి ఉండవచ్చని వారు అనుమానం వ్యక్తం చేశారు. శివరాత్రి అంటే.. ఫిబ్రవరి 15న పాలు,పెరుగు చేదుగా అనిపించాయని బాధితులు వివరించారు. దీంతో పాల సదరు వ్యాపారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అలాగే బాధితుల రక్త, మూత్ర నమూనాలను ల్యాబ్‌కు పంపారు. ఆ నమూనాలకు నివేదికలు అందాల్సి ఉందని వైద్యులు తెలిపారు. ఇందులో కొత్త కేసులేవి నమోదు కాలేదని డీఎంహెచ్‌వో వెల్లడించారు.

### భారత్ మరియు దక్షిణాఫ్రికా మధ్య జరిగిన ఐసిసి పురుషుల టి20 ప్రపంచ కప్ సూపర్ 8 మ్యాచ్‌లో ఐసిసి చైర్ జై షా మరియు గూగుల్ సిఈఓ సుందర్ పిచాయ్ సమావేశమయ్యారు.

**విశాఖపట్నం (నేటి మనదేశమ్) :** అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో భారత్ మరియు దక్షిణాఫ్రికా మధ్య జరిగిన ఐసిసి పురుషుల టి20 ప్రపంచ కప్ సూపర్ 8 మ్యాచ్‌కు ఐసిసి చైర్ జై షా మరియు గూగుల్ సిఈఓ సుందర్ పిచాయ్ హాజరయ్యారు. మ్యాచ్‌కు ముందు జరిగిన సమయంలో పిచాయ్ కూడా మైదానంలో ఉన్నారు. గూగుల్ యొక్క ఫ్లాగ్‌షిప్ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ అయిన గూగుల్ పిక్సెల్, టోర్నమెంట్ యొక్క అధికారిక భాగస్వామి, ఇది ప్రపంచ సాంకేతిక ప్రముఖులు మరియు అంతర్జాతీయ క్రికెట్ మధ్య సహకారాన్ని మరింత హైలైట్ చేస్తుంది.

## దేవుడితో రాజకీయాలు చేస్తున్న వైసీపీ
### హిందూ భావాలను దెబ్బతీసిన జగన్ పై రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ఫైర్



**అనంతగిరి, ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్) :** అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకు నియోజకవర్గం, అనంతగిరి మండలం గుమ్మ పంచాయతీలో విలేకరులతో మాట్లాడిన రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి మరియు ఆ పార్టీ నాయకులపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. దేవుడి పేరును రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తూ హిందూ భక్తుల మనోభావాలను వైసీపీ హయం దెబ్బతీసిందని అన్నారు. శ్రీవారి పవిత్రతను కాపాడాల్సిన వారు రాజకీయ ప్రయోజనాల కోసం దేవుడి పేరును వాడుకున్నారని, టీటీడీ ఆస్తులు, నిధులు, దర్శనాలు, సేవా టిక్కెట్లు, ప్రసాదాల వ్యవహారాల్లో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. హిందూ దేవాలయాలపై దాడులు, విగ్రహాల ధ్వంసం ఘటనలు పెరిగినా ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోలేదని ఆయన మండిపడ్డారు. దేవుడితో రాజకీయాలు ఆడినందుకే ప్రజలు వైసీపీకి గట్టి తీర్పు ఇచ్చారని, ఇప్పటికైనా చేసిన తప్పులను ఒప్పుకుని భక్తులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఏ మతమైనా గౌరవించడం రాజకీయ నాయకుల బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో...

మాజీ మండల అధ్యక్షులు బుజ్జిబాబు, ప్రధాన కార్యదర్శి నరేంద్ర, మాజీ మండల ప్రధాన కార్యదర్శి ఆనందరావు, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ అప్పారావు, మాజీ వైస్ ఎంపీపీ అమ్మన్న, మాజీ సర్పంచ్లు దూరు వీరన్న దొర, వంతల పూర్ణ, మాజీ ఎంపీటీసీ సమరెడ్డి దొన్ను, టీడీపీ నాయకులు బిడ్డ లక్ష్మణ్, కృష్ణ, కామేష్, హరి, మాత్యరాజు, దేముడు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


## రాజమండ్రిలో పాలకల్తీతో కిడ్నీ ఫెయిల్యూర్

**రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్) :** రాజమహేంద్రవరంలో కిడ్నీ సమస్యలతో ఆస్పత్రుల్లో చేరిన వారిలో మరో ఇద్దరు మృతిచెందారు. దీంతో మృతుల సంఖ్య నాలుగుకు చేరింది. చికిత్స పొందుతూ లాలా చెరువు చౌడేశ్వరినగర్‌కు చెందిన ఎన్.శేషగిరి రావు (72), రాధా కృష్ణమూర్తి (74) సోమ వారం ఉదయం చనిపోయారు. మరో నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. వీరంతా పాలు కల్తీ కావడంతో మరణించారని తెలుస్తోంది. దీంతో పాలు పోసే వ్యక్తి గాణెళిశ్‌ను అరెస్ట్ చేశారు. పాలను పరీక్షలకు పంపారు. రాజమహేంద్ర వరంలోని ఒకే ప్రాంతానికి చెందిన పలువురు కిడ్నీ వ్యాధి బారిన పడి ఆస్పత్రుల్లో చేరడంతో స్థానికంగా తీవ్ర కలకలం రేగిన సంగతి తెలి సిందే. లాలాచెరువు సమీపంలోని చౌడేశ్వరి నగర్ పరిసర ప్రాంతాల్లో ఈ నెల 15 తర్వాతి నుంచి వాంతులవడం, మూత్రవిసర్జన కాక పోవడం, పొట్ట ఉబ్బడం తదితర సమస్య లతో ఒక్కొక్క రుగా 14 మంది ఆసుపత్రిలో చేరారు. వీరిలో భాగిశెట్టి కనకరత్నం (76), తాడి కృష్ణవేణి (75) ఇప్పటికే మృతిచెందారు. బాధితుల్లో ఎక్కువ మంది 60 ఏళ్లు పైబడినవారే కాగా 5 నెలల శిశువు, మూడేళ్ల బాలుడు కూడా ఉన్నారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అనారోగ్యానికి గురవడంతో వారు అధికారులకు సమాచారం ఇచ్చారు.

## ఏపీలో వెయ్యి స్టోర్లతో బలోపేతమైన అపోలో ఫార్మసీ
### - విశాఖపట్నంలో వెయ్యో స్టోర్ ప్రారంభం

**రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్) :** భారతదేశంలో అతి పెద్ద, అత్యంత విశ్వసనీయమైన ఫార్మసీ నెట్‌వర్క్ అయిన అపోలో ఫార్మసీ.. ఆంధ్రప్రదేశ్‌లో తన వెయ్యో స్టోర్‌ను ప్రారంభించినట్లు సగర్వంగా ప్రకటించింది. విశాఖపట్నంలోని ఈ స్టోర్‌ను నగర పోలీసు కమిషనర్, అదనపు జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అపోలో ఫార్మసీ సీఈఓ పి.జయకుమార్, సీఓఓ బాలమురుగన్ కూడా పాల్గొన్నారు. అపోలో ఫార్మసీ దుకాణాలు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని 15 జిల్లాల్లో ఉన్నాయి. వీటన్నింటిలో కలిపి 7 వేల మందికి పైగా ఉద్యోగులు ఉన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు 50 వేలకు పైగా నాణ్యమైన మందులు, ఇతర వెల్‌నెస్ ఉత్పత్తులను ఇది అందిస్తోంది. వీటిలో చాలావరకు స్టోర్లు రోజుకు 24 గంటలూ పనిచేస్తాయి. అన్ని జిల్లాలకూ మందులు చాలా వేగవంతంగా అందిస్తూ, అత్యవసరమైన వైద్య సేవలను కూడా ప్రతిరోజూ విస్తరిస్తోంది. ఈ సందర్భంగా నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ మాట్లాడుతూ, "నాణ్యమైన మందులు, ఇతర వెల్‌నెస్ ఉత్పత్తులు అందుబాటులో ఉండడం అనేది ప్రజారోగ్య రంగంలో చాలా కీలకం. పౌరులకు సమర్థంగా ఈ తరహా వైద్య సేవలు అందించడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు ఈ స్థాయిలో కల్పిస్తున్నందుకు అపోలో ఫార్మసీని నేను అభినందిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు వారి సేవలు మరింతగా అందించడం కొనసాగించాలని ఆకాంక్షిస్తున్నాను" అన్నారు. సీఈఓ జయకుమార్ మాట్లాడుతూ, "భారతదేశంలోనే అత్యంత విశ్వసనీయమై, అందరికీ అందుబాటులో ఉండే ఫార్మసీ నెట్‌వర్క్ రూపొందించే ఈ పయనంలో ఆంధ్రప్రదేశ్‌లో వెయ్యి స్టోర్లకు చేరుకోవడం చాలా కీలకమైన ముందడుగు. రాష్ట్రవ్యాప్తంగా మా ఉనికిని మరింత బలోపేతం చేసుకుంటున్నాం. తద్వారా ప్రజల నివాస ప్రాంతాల చెంతకే నాణ్యమైన మందులను తీసుకెళ్తున్నాం. రాబోయే రెండేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో మరో 150కి పైగా స్టోర్లను ప్రారంభించాలన్న ప్రణాళికలు ఉన్నాయి. తద్వారా మరింతమందికి మేం చేరువగా వెళ్తాం" అని చెప్పారు. తన సొంత ప్లాట్‌ఫాం అపోలో 24/7 ద్వారా ప్రజలకు కేవలం మందులు అందించడం మాత్రమే కాకుండా.. అపోలో వైద్యులతో టెలికన్సల్టేషన్లు, డయాగ్నస్టిక్ సేవలు, కస్టమైజ్డ్ బీమా సదుపాయాలు కూడా వారి ఇంటి వద్దనే అపోలో అందిస్తోంది.

## అత్యాధునిక వైద్య సదుపాయాలతో
## ప్రీతి కిడ్నీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం
### - సుచిత్రలో ప్రీతి కిడ్నీ హాస్పిటల్స్ 50 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభం



**హైదరాబాద్, ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్) :** హైదరాబాద్ నగరంలోని సుచిత్ర సర్కిల్ పరిధిలో యూరాలజీ, నెఫ్రాలజీ ప్రత్యేక వైద్య సేవలందిస్తున్న ప్రీతి కిడ్నీ హాస్పిటల్స్ తమ నాల్గవ శాఖను సుచిత్ర సర్కిల్, కొంపల్లి ప్రాంతంలో 50 పడకల అత్యాధునిక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా ఆదివారం ప్రారంభించింది. ఈ కేంద్రం సుచిత్ర, కొంపల్లి, ఆల్వాల్, బొల్లారం తదితర ఉత్తర హైదరాబాద్ ప్రాంత ప్రజలకు ప్రత్యేక కిడ్నీ,మూత్రవ్యవస్థ వైద్య సేవలను అందించనుంది. ఈ సందర్భంగా ప్రీతి హాస్పిటల్ డైరెక్టర్ డా. చంద్ర మోహన్ మాట్లాడుతూ ప్రీతి హాస్పిటల్ లో తాజా తరం ఎస్ఎస్ఐ మంత్రా రోబోటిక్ సర్జరీ సిస్టమ్ 3.0, కిడ్నీ రాళ్లు, ప్రోస్టేట్ చికిత్సకు ఉపయోగించే 160 వాట్స్ హోల్మియం లేజర్ సాంకేతికతను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రెండు అత్యాధునిక సదుపాయాలు ఒకే కేంద్రంలో అందుబాటులో ఉండటం తెలుగు రాష్ట్రాల్లో అరుదైన విషయమని నిర్వాహకులు తెలిపారు. జీవనశైలి మార్పులు, మధుమేహం, రక్తపోటు కారణంగా కిడ్నీ సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయని, తొందరగా గుర్తిస్తే కిడ్నీ వైఫల్యాన్ని నివారించవచ్చని తెలిపారు. సమాజానికి అందుబాటు ధరల్లో అత్యాధునిక వైద్యం అందించడం తమ లక్ష్యమని చెప్పారు. ఈ పద్ధతుల వల్ల రోగులకు తక్కువ నొప్పి, తక్కువ రక్తస్రావం, త్వరితగతిన కోలుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. రూపా పుట్టా మాట్లాడుతూ తక్కువ నొప్పితో, త్వరగా కోలుకునే విధంగా మినిమల్లి ఇన్వేసివ్ మరియు రోబోటిక్ శస్త్రచికిత్సలపై ఆసుపత్రి ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ప్రీతి కిడ్నీ హాస్పిటల్స్ ఇప్పటికే కేపీహెచ్‌బీ, బీహెచ్ఈఎల్,కొండాపూర్ కేంద్రాల్లో సేవలందిస్తుండగా, సుచిత్ర కేంద్రం ద్వారా ఉత్తర హైదరాబాద్ ప్రజలకు వైద్యసేవలు మరింత చేరువ అవుతాయని తెలిపారు. భవిష్యత్తులో కిడ్నీ వ్యాధుల నివారణపై అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ శ్రీ ఈటల రాజేందర్ , ఎమ్మెల్యే కేపి వివేకానంద గౌడ్,ఎమ్మెల్యే ఆర్కెపూడి గాంధీ, మాజీ ఎమ్మెల్యే మైనాంపల్లి హన్మంత్ రావు, కార్పొరేటర్ భారతసింహ రెడ్డి, గౌరవ అతిథిగా సీనియర్ యూరాలజిస్టు డా. ఎం.ఎ. రావూఫ్, కిడ్నీ స్పెషలిస్ట్ లు, డాక్టర్లు, హాస్పిటల్ స్టాఫ్,తదితరులు పాల్గొన్నారు.

## నాబార్డ్-రామ్ కి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు




**కొయ్యూరు. ఫిబ్రవరి 23 , నేటి మనదేశమ్ :** నాబార్డ్-రామ్ కి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతాడ గ్రామంలో సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి, అంతాడా పంచాయతీ, చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు, వైద్య శిబిరానికి చేరుకొని, వైద్య పరీక్షలు చేయించుకున్నారు. విశాఖపట్నం కి చెందిన డాక్టర్ ఈశ్వర్ చందు, తమ సిబ్బందితో కలిసి రోగులకు వైద్య పరీక్షలు, నిర్వహించి, బిపి, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి, మందులను ఉచితంగా పంపిణీ చేశారు. గర్భిణీలకు, మల్టీ విటమిన్ టాబ్లెట్ , తో పాటు ప్రోటీన్ పౌడర్ ను అందజేశారు. నాబార్డ్ రామ్ కి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేసినందుకు, స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.. రామ్ కి ఫౌండేషన్, హెల్త్ మొబైల్ యూనిట్,(సంచార వైద్య వాహనం) ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. 185 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశామన్నారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే
టెండరు ప్రకటన నం.WAT-TRS-OT-21-2025-26
పని పేరు మరియు దాని ప్రదేశం:
ఎలక్ట్రిక్ లోకో షెడ్/విశాఖపట్నం వద్ద 3-ఫేజ్ లోకోమోటివ్‌లలో E-70 బ్రేక్ సిస్టమ్ యొక్క ఎలక్ట్రానిక్ కార్డుల రిహాబిలిటేషన్ / అప్‌గ్రేడ్.
టెండరు విలువ: రూ.2,08,30,607.46,
బయానా: రూ.2,54,200.00, పని పూర్తి చేయు కాలం: 3 (మూడు) సంవత్సరాలు.
టెండరు ముగింపు తేది మరియు సమయం:
16.03.2026న 1500 గంటలకు.
ఈ టెండరుపై మాన్యువల్ ఆఫర్లు స్వీకరించబడవు మరియు అట్టి మాన్యువల్ ఆఫర్లు పరిశీలన లేకుండా తిరస్కరించబడును.
పై ఇ-టెండరు యొక్క ఇ-టెండరు డాక్యుమెంట్లు కలుపుకుని పూర్తి సమాచారం వెబ్‌సైట్ http://www.ireps.gov.in లో లభిస్తుంది.
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (TRS) / విశాఖపట్నం
PR-1157/Q/25-26

# నేటి మనదేశమ్ సంపాదకీయం

## నయా నియంతృత్వంలో ట్రంప్

మాదకద్రవ్యాలపై యుద్ధం ప్రకటించాలి !
------------------ సోమవారం 23-2-2026

మాదక ద్రవ్యాలను అరికట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. అడపాదడపా గంజాయిని, ఇతర మత్తు పదార్థాలను పట్టుకుంటున్నా..అదేమంత పెద్ద మొత్తంలో కాదని తెలుస్తోంది. చాపకింద నీరులా ఈ వ్యాపారం మూడుపువ్వులు ఆరుకాయలుగా విస్తరిస్తోంది. రోజూ ఎక్కడోచోట దాడుల్లో మత్తు పదార్థాలను పట్టుకుంటూనే ఉన్నారు. అయినా రవాణా ఆగడం లేదు. దొరికిన వారిని ఎన్‌కౌంటర్ చేస్తే తప్ప రవాణా ఆగదేమో అన్న ఆందోళన కలుగుతోంది. నిరుద్యోగులు దీనిని ఓ ఉపాధిగా ఎంచుకోవడం వల్లనే రవాణా సులభంగా మారింది. దీనికితోడు దీంతో డబ్బులు కూడా బాగా రావడంతో యువత దీనిని ఉపాధిగా ఎంచుకుని ఈ ఉచ్చులో దిగుతున్నారు. దీనికి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు కూడా ఓ కారణంగా చూడాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా పెద్ద ఎత్తున ఆపరేషన్ చేపట్టాల్సి ఉంది. యువత పెడమార్గం పట్టకుండా వారికి ఉపాధి చూపాలి. స్కూలుస్థాయిలోనే పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి. కాలేజీల్లో నిఘా పెంచాలి. తెలుగు రాష్ట్రాల్లో ఈగిల్ టీమ్‌లు పనిచేస్తున్నా పరిస్థితికి అడ్డుకట్ట పడడం లేదు. ముఖ్యంగా యువత మత్తుకు అలవాటు పడి దుర్మార్గాలకు దిగుతున్నారు. మత్తు మనిషిలోని విచక్షణను హరించి వేస్తోంది. ఎలాంటి దారుణాలకు దారి తీస్తుందో చెప్పటానికి అన్నమయ్య జిల్లా మదనపల్లెలో ఇటీవల జరిగిన బాలిక హత్యాచార దుర్మార్గం ఓ హెచ్చరిక కావాలి. ఇదొక్కటే కాదు ఇలాంటి ఘటనలు చాలానే జరుగుతున్నాయి. మత్తులో ఓ మైనార్ బాలికను కొందరు సామూహిక అత్యాచచరం చేసారు. అభంశుభం తెలియని పసిపాపను చిదిమేసిన ఘటనలో కులవర్ధన్ అనే దుర్మార్గుడు ఆత్మహత్ చేసుకున్నా సంతోషించడానికి లేదు. నెల్లూరు నగరంలో పట్టపగలే అందరూ చూస్తుండగానే- పెంచలయ్య అనే ప్రజాకళాకారుడిని గంజాయి మూక పొట్టన పెట్టుకొంది. నిజామాబాద్ జిల్లాలో ఎక్సైజ్ శాఖ కానిస్టేబుల్ సౌమ్యను ఈ ఏడాది జనవరిలో మత్తు మాఫియా కారుతో గుద్ది, ప్రాణాలు బలిగొంది. గంజాయికి అలవాటు పడ్డ ముఠాలు హత్యలకు, అత్యాచారాలకు పాల్పడుతున్న దారుణ ఉదంతాలు తరచూ చూస్తూనే ఉన్నాం. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి అంటకాగుతూ ఈ ముఠాలు తమ దౌర్జన్యాలను చెలాయిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను తీవ్రంగా పరిగణనలోకి తీసుకోవాలి. పైపై చర్యలతో ఈ గంజాయి సామ్రాజ్యం నశించిపోదని గ్రహించాలి. అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని ఒక ఖచ్చితమైన కార్యాచరణ రూపొందించాలి. గంజాయి, ఇతర మాదకద్రవ్యాలతో సంబంధం ఉన్న ముఠాలను పార్టీల నుంచి వెలివేయాలి. రాజకీయ దన్నుతో విర్రవీగుతున్న గంజాయి సామ్రాజ్యాన్ని సామాజికంగా, రాజకీయంగా అన్ని విధాలా ఒంటరిపాటు చేసినప్పుడే ? దాని నియంత్రణ, నిర్మూలన సాధ్యమవుతుంది. ఈ ఘటన యువతలో మార్పు తీసుకుని వస్తుందని అనుకోవడం భ్రమే అవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో మాదక ద్రవ్యాల విచ్చలవిడి వినియోగం ఆందోళన కలిగించేలా ఉంది. దాని నియంత్రణకు,నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నా లాభం లేకుండా పోతోంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వరుస ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. వరుసపెట్టి ఈ తరహా దారుణాలు జరుగు తున్నందుకు కఠిన చర్యలు తీసుకోకపోవటం క్షంతవ్యం కాదు. వరుసగా జరుగుతున్న చాలా నేరాల వెనుక మత్తు, మాదకద్రవ్యాలు విపరీతంగా పనిచేస్తున్నాయని ప్రభుత్వాలు గుర్తించాలి. నిందితుల ప్రాణాలు తీసేస్తోనో, జైల్లో వేస్తోనే, లేదా వారే తీసుకుంటేనో ఈ సమస్యకు పరిష్కారం దక్కదు. విస్తరిస్తున్న మాదక ద్రవ్యాల రవాణాను సవాల్‌గా తీసుకోవాలి. కూకటివేళ్లతో సహా పెకలించాలి. దానికి నిరంతరమైన, నిర్దిష్టమైన కార్యాచరణతో ప్రభుత్వాలు నిచేయాలి. అవసరమైతే ఉభయ తెలుగు రాష్ట్రాలు కలిసి పనిచేయాలి. ఇటీవల కాలంలో రాష్ట్రంలోనూ, దేశంలోనూ గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగం విపరీతంగా పెరిగిందనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. పన్నెండేళ్ల వయసు పిల్లలు మొదలుకొని యువకుల వరకూ ఎక్కువగా వినియోగిస్తున్నట్టు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అందమైన భవిష్యత్తును నిర్మించుకోవాల్సిన విద్యార్థులు మత్తుకు బానిసలై జీవితాలను వ్యర్థం చేసుకుంటున్న ఉదంతాలు కోకొల్లలుగా ఉన్నాయి. మత్తు బానిసలను ఆ ఊబి నుంచి బయటకు తెచ్చే వైద్యానికే దేశంలో ఏటా రూ.15 వేల కోట్ల ఖర్చవుతుందని ఒక అంచనా. చికిత్సకు వెళ్లకుండానే కొందరు మత్తులనే కుప్పకూలి పోతున్నవారు దేశంలో 2003 - 2013 మధ్య పోలీసు తనిఖీల్లో రూ.40 వేల కోట్ల విలువైన 26 లక్షల కేజీల మాదకద్రవ్యాలు పట్టుబడితే- తరువాతి పదేళ్ల కాలంలో అంటే 2014 - 2025 మధ్య కాలంలో రూ.1.65 లక్షల కోట్ల విలువైన కోటి కిలోల మాదకద్రవ్యాలు దొరికాయి. విచ్చలవిడిగా పెరుగుతున్న మత్తు ద్రవ్యాల వినియోగానికి ఈ గణాంకాలు ఒక ఉదాహరణ. దొరికిన మాదకద్రవ్యాలే ఇంత పెద్దఎత్తున ఉంటే దేశమంతా విస్తరించి వినియోగమైనది ఎంత ఉంటుందో ఊహించవొచ్చు! మాదకద్రవ్య వినియోగం తొలుత సరదాగా మొదలై, ఉత్తేజం ఇస్తున్నట్టుగా అనిపించి, తరువాత మనిషి సర్వ శారీరక వ్యవస్థలనూ నిర్వీర్యం చేస్తుంది. మత్తుకు బానిసయ్యేలా మార్చేసి, విచక్షణను, వివేచనను చంపేస్తుంది. సామాజిక కట్టుబాట్లను, నాగరిక విలువలను కాలదన్ని, మనిషిని మృగంలా మార్చేస్తుంది. ఫలితంగా తీవ్రమైన నేరాలూ, దారుణాలు చోటు చేసుకుంటున్నాయి. మాదకద్రవ్యాల కారణంగా ఎన్నో కుటుంబాలు అస్తవ్యస్త మవుతున్నాయి. ముఖ్యంగా నైజీరియాన్స్ వీసా గడవువ ముగిసినా ఇక్కడే తిష్టవేసి మత్తు వ్యాపారం చేస్తున్నారు. వీరిని ముందుగా గుర్తించాలి. మత్తు పదార్థాల రవాణను అరికట్టేందుకు ఆపరేషన్ చేపట్టాల్సిందే. ఇందుకోసం పెద్ద ఎత్తున బలగాలను వినియోగించాలి. యువతను కాపాడు కోవడానికి ఎంత కఠినమైన చర్యలకైనా వెనకాడరాదు.

-----------

## అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

### సీపీఎం జడ్పీటీసీ సభ్యులు దీసరి గంగరాజు డిమాండ్...




**అనంతగిరి ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్)** : సోమవారం అనంతగిరి మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు సీహెచ్ కళావతి పీ మంజుల అద్యక్షతన అంగన్వాడీ కార్యకర్తలు రెండు రోజుల నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా హాజరైన అనంతగిరి సిపిఎం జడ్పీటీసీ సభ్యులు దీసరి గంగరాజు సిఐటియు మండల కార్యదర్శి కిల్లో మోస్య మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో జరిగిన ఒప్పందం ప్రకారం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎన్నికల కు ముందు ఇచ్చిన మాట ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నిలబెట్టుకోవలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో భవిష్యత్తులో పోరాటం ఉదృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యదర్శి సాగర సుమిత్ర సుభలక్ష్మీ పార్వతి కొర్రా లక్ష్మీ చిలకమ్మ సంఘిత పాల్గొన్నారు

## జాతీయ అయోడిన్ లోపం - రుగ్మతల నియంత్రణ అవగాహన కార్యక్రమం



**విశాఖపట్నం, ఫిబ్రవరి 23 (నేటి మన దేశమ్)** : ద్వారకానగర్, నెహ్రూబజార్ జీవీఎంసీ ఎలిమెంటరీ స్కూల్ నందు జిల్లా అధికారి మరియు కార్యక్రమ అధికారిణి డాక్టర్ హారిక పర్యవేక్షణలో జరిగింది.ఈ కార్యక్రమంలో 27వ వార్డ్ కార్పొరేటర్ గొలగాని వీరరావు బుజ్జి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆహారంలో అయోడిన్ లోపం వల్ల కలిగే శారీరక, మానసిక సమస్యలు (గాయిటర్ వంటివి) నివారించడానికి ప్రజలకు అయోడైజ్డ్ ఉప్పు సరఫరాను నిర్ధారించడానికి భారత ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని , అయోడిన్ లోపం వల్ల కలిగే వ్యాధులు ప్రాబల్యాన్ని 5% కంటే ఎక్కువ తగ్గించవచ్చని అందువల్ల సాధారణ ఉప్పు స్థానంలో అయోడైజ్డ్ ఉప్పును అందుబాటులో ఉండాలని సాధారణ ఉప్పు వాడటం వలన థైరాయిడ్, గొంతులో చిన్న చిన్న కాయలు లా ఏర్పడి జ్వరాలు వస్తాయని, సమృద్ధిగా అయోడిన్ కలిగిన ఉప్పు వాడటం వలన గాయిటర్, పిల్లల్లో మానసిక మాంద్యం మరియు ఇతర లోపాలను నివారించవచ్చని ఇలాంటి అవగాహన కార్యక్రమం వలననే ఇది సాధ్యమవుతుంది అని 27వ వార్డులో స్కూల్ పిల్లలకు అవగాహన కల్పించాలని ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మరియు పట్టణ ప్రజా ఆరోగ్య కేంద్రం వైద్యులును, అధికారులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో 27వ వార్డ్ పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిణి డాక్టర్ శ్రావణి, ఎన్.సి.డి. కన్సల్టెంట్ డాక్టర్ విశ్వనాథన్, ఎలిమెంటరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సరోజినీ, వెంకటలక్ష్మి, 27వ వార్డ్ టీడీపీ ప్రధాన కార్యదర్శి లక్ష్మీ శివప్రసాద్ , ఎ.ఎన్.ఎం. లు కుమారి, తంబాది తదితరులు పాల్గొన్నారు.

## భీమిలిలో వైఎస్ఆర్‌సీపీ జెండా ఎగరవేస్తాం

### మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను)




**భీమునిపట్నం ఫిబ్రవరి 23 నేటి మన దేశమ్ :** భీమిలి నియోజకవర్గంలో రాబోయే ఏ ఎన్నికల్లోనైనా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించి, జెండా ఎగరవేయడం ఖాయమని విజయనగరం జిల్లా వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు, జిల్లా జడ్పీ చైర్మన్ మరియు భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాస రావు (చిన్న శ్రీను) ధీమా వ్యక్తం చేశారు. సోమవారం భీమిలి మండలం అవనాం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు గాడు శ్రీను అధ్యక్షతన జరిగిన మండల స్థాయి విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కుమార్తె కుమారి సిరి సహస్ర (సిరమ్మ) పాల్గొన్నారు.ఈ సందర్భంగా చిన్న శ్రీను మాట్లాడుతూ గ్రామ కమిటీల బలోపేతం పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే దిశగా అడుగులు వేయాలని, వెంటనే గ్రామ కమిటీల నిర్మాణాన్ని పూర్తి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజల కోసం నిరంతర పోరాటం మేము అధికారంలో ఉంటే ప్రజల కోసం పనిచేస్తాం.. ప్రతిపక్షంలో ఉంటే ప్రజల పక్షాన నిలబడి ప్రజలతో కలిసి పనిచేస్తాం” అని స్పష్టం చేశారు. అందుబాటులో ఉంటాను భీమిలి నియోజకవర్గంలో అడుగుపెట్టిన నాటి నుండి తనను ఆదరిస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. గ్రామ కమిటీలు పూర్తయిన వెంటనే తానే స్వయంగా ప్రతి గ్రామానికి వచ్చి ప్రతి కార్యకర్తను కలుస్తానని హామీ ఇచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు లేదా ఏ ఎన్నికలైనా భీమిలిలో వైఎస్ఆర్ సీపీ గెలుపు ఏకపక్షమేనని ఆయన గంటాపథంగా చెప్పారు. ఈ కార్యక్రమం లో వైఎస్ఆర్సిపి సీఈసీ నెంబర్ మజ్జి వలస పెదబాబు ఎంపీపీ వాసు రాజు భీమిలి మండల పార్టీ అధ్యక్షులు గాడు శ్రీను , మండల వైస్ ప్రెసిడెంట్ అప్పలస్వామి సీనియర్ నాయకులు కే.పి సత్యనారాయణ వెంకటరమణ , సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

**గరుగుబిల్లి:** బాల్య వివా హాలు చేయడం చట్టరీత్యా నేరమని, దానికి కఠిన శిక్షలు తప్పవని లోక్ అదాలత్ సభ్యులు, సీనియర్ న్యాయవాది టి.జోగా రావు అన్నారు. శనివారం గరుగుబిల్లిలో పార్వతీపురం మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. జోగారావు మాట్లాడుతూ భూతగాదాలు సమాజ శాంతి భద్రతపై ప్రభావం చూపుతాయని, ప్రజలు చట్టపరమైన రాజీ మార్గాల ద్వారా వివాదాలను పరిష్కరించుకోవాలని సూచించారు.

## చెత్త రహిత పాలనకు ప్రజలు అందరూ సహకారం అందించాలి

- మన విశాఖ ను మనమే దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దాలి
- విద్యార్థులు అందరు పర్యావరణ హితంగా జీవించాలి
- శృతి శ్రీ, విశాఖ జిల్లా ఐఇసి కోఆర్డినేటర్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్



**విశాఖపట్నం, ఫిబ్రవరి 23 (నేటి మన దేశమ్)** : చెత్త రహిత పాలనకు ప్రజలు అందరూ సహకారం అందించాలి అని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ విశాఖపట్నం జిల్లా ఐఇసి కోఆర్డినేటర్ శృతి శ్రీ పిలుపునిచ్చారు. ఎం విపి కాలనీలో సెవెంత్ డె అడ్వెంటిస్ట్ విద్యా సంస్థలో సోమవారం ఉదయం ప్రిన్సిపాల్ నవీన్ కుమార్ అధ్యక్షతన గ్రీన్ క్లైమేట్ టీం, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ల నేతృత్వంలో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర లో భాగంగా “చెత్త రహిత పరిపాలన” (జీరో వేస్ట్ లిట్టర్ గవర్నెన్స్) కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మన దేశానికి ఆదర్శంగా విశాఖను తీర్చిదిద్దాలని కోరారు. విద్యార్థులు అందరూ పర్యావరణ హితంగా జీవించాలని కోరుతూ అవగాహన కల్పించారు. మేధావులు సహకారం అందించాలన్నారు. విద్యార్థులు, మహిళలు, నగరవాసులు అందరూ చెత్త రహిత నగరంగా విశాఖ మహానగరాన్ని తీర్చిదిద్దడానికి కంకణబద్ధులై జీవించాలని కోరారు. మన అందమైన నగరాన్ని ఒక సుందరమైన విధంగా తీర్చి దిద్దాలని కోరారు. వంటింటి వ్యర్థాలతో ఎరువు తయారు చేసి ఎవరి ఇంటి వద్ద వారె కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు పండించడం అవసరం అని వివరించారు. సమస్త జీవరాశి నీ కాపాడుకోవాలి అని వివరించారు.

ప్రతి విద్యార్థి ఒక హరిత సైనికులు గా మారాలి అని ఆమె కోరారు.


ఈ కార్యక్రమంలో చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కో కన్వీనర్ విశాలాక్షి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఓ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, గ్రీన్ వాలంటీర్ జె రాజేశ్వరి, హెడ్ మాస్టర్ జాస్లిన్ నవీన్ విప్పర్తి తదితరులు పాల్గొని మాట్లాడారు

## ఎంవివి అండ్ ఎం కె పార్క్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో రామకృష్ణ ప్యానెల్ విజయం



**విశాఖపట్నం, నేటి మనదేశమ్ ప్రతినిధి, ఫిబ్రవరి 23 :** రాష్ట్రంలోనే 2000 ప్లాట్లతో అతిపెద్ద గేటెడ్ కమ్యూనిటీ కూర్మన్నపాలెంలోని ఎంవివి అండ్ ఎం కె పార్క్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు కోలాహలంగా సాగాయి. రెండు సంవత్సరాల కాల పరమతికిగాను జరిగిన ఈ ఎన్నికల్లో రామకృష్ణ ప్యానెల్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు నూతన కార్యవర్గం తెలిపింది. అధ్యక్షునిగా ఎస్. వి. రామకృష్ణ, కార్యదర్శిగా ఎల్. రంజిత్ కుమార్, ఉపాధ్యక్షునిగా మహమ్మద్ ఆదిల్, కోశాధికారిగా బి,సంతోష్, అదనపు కోశాధికారిగా కె.భార్గవ్, సభ్యులుగా ఎం. సన్యాసి రావు, పి. నాగేశ్వరరావు, జి. రామప్రసాద్, కె. సంతోష్ కుమార్ మొత్తం 9 మంది ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇదిలా ఉండగా ముగ్గురికి పోటీలు జరపగా వారిలో అదనపు కార్యదర్శిగా సురేష్ పై 135 ఓట్ల మెజారిటీతో బుద్ధ శ్రీనివాసరావు గెలు పొందారు. అలాగే సభ్యులుగా పోటీలో ఉన్న సి బ్లాక్ కు చెందిన గంగాభవానిపై ఎం. రాజేష్ 43 ఓట్ల మెజారిటీతోను, ఈ బ్లాక్ కు చెందిన రమేష్ పై సిహెచ్. ఈశ్వరరావు 55 ఓట్ల మెజారిటీతో గెలిచినట్లు నూతన కార్యవర్గం ప్రకటించింది. ఈ సందర్భంగా అధ్యక్షునిగా ఎన్నికైన రామ కృష్ణ మాట్లాడుతూ గేటెడ్ కమ్యూనిటీ లోని వసుతులందరికీ అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు రానున్న వేసవి దృష్ట్యా నీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు తీసుకుంటామని, సీసీ కెమెరాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేస్తామని, సెక్యూరిటీ పటిష్టంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.

## నృత్య ప్రదర్శనలో అలరించిన యశస్వి భావజ్ఞ లక్ష్మీ



**విశాఖపట్నం, నేటి మనదేశమ్ ప్రతినిధి, ఫిబ్రవరి 23 :** విశాఖ సీతమ్మధార లోని డాక్టర్స్ కాలనీలో ఉన్న నాట్యం నాట్య కళా క్షేత్ర మ్యూజిక్ అండ్ డాన్స్ అసోసియేషన్ లో 2026 జనవరి నుండి విద్యార్థులలో కాన్ఫిడెన్స్ లెవెల్స్ పెంచడం, స్టేజ్ భయాన్ని తొలగించడం ముఖ్య ఉద్దేశంగా నాట్య సభ అనే పేరుతో ఒక వేదికను రూపొందించి నెలకి ఒకరి చొప్పున లాటరి ద్వారా విద్యార్థులను సెలెక్ట్ చేసి నృత్య ప్రదర్శన చేయిస్తున్నారు. ఇందులో భాగంగా 2 వ నాట్య సభను ఫిబ్రవరి 22 న ఘనంగా నిర్వహించారు. ఈ ప్రదర్శనలో వి. యశస్వి భావజ్ఞ లక్ష్మీ అనే విద్యార్థి భరత నాట్యం లో ప్రదర్శించే అంశాలు నెటేశ కౌత్వం, శ్లోక నాట్యం, శబ్దం, స్వర జతి, దేవి స్తుతి, చివరిగా తిల్లానా సుమారుగా 50 నిముషాలు ప్రదర్శించారు. ఈ సభకు ముఖ్య అతిధిగా విచ్చేసిన నాట్య గురువు కె. కమలిని కిసలియా (వీ:ూా భరత నాట్యం, సెంట్రల్ యూనివర్సిటీ, హైదరాబాద్) విద్యార్థినిని కొనియాడారు. నాట్యంలో ఇంకా మెలకువలు బాగా నేర్చుకుని ముందుకు వెళ్లాలని ఆమె సలహాలను, సూచనలను విద్యార్థులకు అందజేశారు. ఇలాంటి శిక్షణను విద్యార్థులకు అందిస్తున్న నాట్య గురువు వెంకట్ ని అభినందించారు. ఈ నాట్య సభలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ ప్రదర్శనకు గాత్రం కె. వెంకట్ (నాట్య గురువు), మృదంగం టి. చైతన్య, ఇంకా నట్టువాంగం ఆర్. రాజశ్రీ నిపుణ (విద్యార్థి) వారి సహకారం అందించారు.

# ఊపిరితిత్తుల ఆరోగ్యంలో విటమిన్ 'కె'




మన శరీరంలో వచ్చే వివిధ రకాల రుగ్మతలకు గల కారణాలలో విటమిన్ల లోపం ఒకటి. తాజాగా విటమిన్ కె లోపం వల్ల కలిగే రుగ్మతలపై తాజాగా ఓ నివేదిక వెలువడింది. మన శరీరంలో విటమిన్ కె స్థాయిలు పడిపోతే ఉబ్బసం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, గురక, ఊపిరితిత్తుల సమస్యలు తీవ్రమౌతాయని ఆ నివేదికలో తేలింది. విటమిన్ కె సాధారణంగా కూరగాయలు, కూరగాయ నూనెలు, తృణధాన్యల్లో ఎక్కువగా లభ్యమవుతుంది. ఇది రక్తం గడ్డ కట్టడంలో ఇది ముఖ్యపాత్ర వహిస్తుంది. గాయాలను నయం చేయడంలో సహకరిస్తుంది. ఊపరితిత్తుల ఆరోగ్యంలో చాలా స్వల్పంగా పనిచేస్తుందని ఇప్పటివరకు భావించారు. తాజా అధ్యయనం ప్రకారం... ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడే వారికి విటమిన్ కె సప్లిమెంట్స్ ఇవ్వొచ్చని పరిశోధకులు అంటున్నారు. కోపెర్గెన్ యూనివర్శిటీ హాస్పటల్, కోపెర్గెన్ యూనివర్శిటీ సంయుక్తంగా చేసిన ఈ సర్వేలో డానిష్ పరిశోధకుల బృందం పనిచేసింది.

కోపెర్గన్‌లో నివసించే వారిలో 4 వేలకు పైగా, 24 నుండి 77 ఏళ్ల మధ్య వయసు వారిని ఈ పరిశోధనలో పరిశీలించారు. పరిశోధనలో పాల్గొన్న వ్యక్తులకు ఊపిరితిత్తుల పనితీరుకు సంబంధించిన పరీక్ష (స్పిరోమెట్రీ) నిర్వహించారు. రక్త నమూనాలను సేకరించి చేసిన ఆ పరీక్ష తరువాత వారి జీవనశైలిపై కొన్ని ప్రశ్నలు వేశారు. స్పిరోమెట్రీ పరీక్ష అంటే ఒక వ్యక్తి ఒక సెకను కాలంలో బయటికి వదిలే గాలి (ఫోర్స్‌డ్ ఎక్సిపిరేటరీ వాల్యూమ్ లేక ఎఫ్ఇవి1), అతను లోనికి పీల్చుకోగలిగే గాలి మొత్తం పరిమాణం (ఫోర్స్‌డ్ విటల్ కెపాసిటీ, ఎఫ్‌విసి) కొలుస్తుంది.

రక్తంలో విటమిన్ కె స్థాయిలు తక్కువ ఉన్న వ్యక్తుల్లో ఎఫ్ఇవి1, ఎఫ్‌విసిల పరిమాణాలు తక్కువగా ఉన్నాయని పరిశోధనలో తేలింది. సదరు వ్యక్తుల జీవనశైలిపై వేసిన ప్రశ్నల్లో కూడా వారు సిఓపిడి, ఆస్మా, గురక సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారని తేలింది.

'ఊపిరితిత్తులు, విటమిన్‌కె అంశం మీద ఇఆర్‌జె ఓపెన్ రీసెర్చ్ జర్నల్‌లో ప్రచురించిన ఈ పరిశోధన మొదటిది. ఇది మరిన్ని పరిశోధనలకు మార్గం వేస్తుంది. ఊపిరితిత్తుల ఆరోగ్యంలో విటమిన్ కె కీలకమని మా పరిశోధనలో తేలింది' అంటున్నారు డాక్టర్ టోర్కిల్ జెస్పెర్సన్.

# పోషకాల 'తోట'కూర



ఆకుకూరలు అతి చౌకగా లభించే అన్ని పోషక విలువలు గల ఆహారం. వంద గ్రాముల తోటకూర తింటే 716 క్యాలరీల శక్తి శరీరానికి లభిస్తుంది. కార్బొహైడ్రేట్లు, ప్రొటీన్లు, కొవ్వులు, పీచు ఒక్కతోట కూరలోనే లభిస్తాయి. తోటకూరలో ఇనుము, కాల్షియం, మెగ్నీషియం, పాస్ఫరస్, జింక్, కాపర్, మాంగనీస్, సెలీనియం వంటి ఖనిజాలతోపాటుగా గుండెకు మేలు చేసే సోడియం, పొటాషియం ఉంటాయి. రోజూ తోట కూర తింటే బరువు తగ్గుతారు. పీచు పదార్థం జీర్ణశక్తిని పెంచుతుంది. తోటకూర రక్తనాళాల్ని చురుగ్గా ఉంచుతుంది. రోగ నిరోధక శక్తిని పెంచటం పాటు తక్షణశక్తి అందిస్తుంది. వేపుడు కంటే ఉడికించుకుని తింటేనే ప్రొటీన్లు శరీరానికి బాగా అందుతాయి. అధిక రక్తపోటు నియంత్రణకు తోటకూర దోహదపడుతుంది. హైపర్‌టెన్షన్‌తో బాధపడే వాళ్లకు ఎంతో మంచిది. విటమిన్-సి ఉంటుంది. సీజన్లు మారినప్పుడు వచ్చే రోగాలను తోటకూర అడ్డుకుంటుంది. ఆకుల్ని మెత్తగా రుబ్బి తలకు పట్టిస్తే జుట్టు రాలదు. చుండ్రు తగ్గుతుంది.

# అల్లంతో ఆరోగ్యానికి మేలు



అల్లం ఆరోగ్య దోహదకారి. జీర్ణశక్తిని పెంచుతుంది. కండరాల నొప్పులను తగ్గిస్తుంది. ఉదయాన్ని టీలో కలుపుకుని తింటే అనారోగ్యం దరిచేరదు. పచ్చిది నమిలి తిన్నా, తేనెతో కలిపి తిన్నా, జ్యూస్‌లా చేసుకుని తాగినా మంచిదే !

రోగ నిరోధకశక్తి : వర్షాకాలం సీజన్‌లో వ్యాధులు విజృంభిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ రోగ నిరోధక శక్తిని పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రోజూ అల్లాన్ని ఏదొక రూపంలో తీసుకుంటే అందులో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తాయి.

బరువు నియంత్రత : మారుతున్న జీవనశైలితో బయట దొరికే ఫుడ్‌ను తీసుకుంటుండటంతో చాలామంది బరువు సమస్యతో బాధపడుతున్నారు. అల్లం ఆకలిని తగ్గిస్తుంది. జీర్ణక్రియ సమయంలో బర్న్ చేసే కేలరీల సంఖ్యను మెరుగుపర్చటానికి సహాయపడుతుంది.

మధుమేహ నివారిణి : మధుమేహం ఉన్నవారు తప్పకుండా అల్లం తీసుకోవాలి. రక్తంలోని చక్కెర శాతాన్ని తగ్గిస్తుందని ఇటీవల ఓ సర్వే పేర్కొంది. మధుమేహం రోగుల్లో ఇన్సులిన్ వ్యవస్థ మెరుగుపడేందుకు ఉపయోగపడుతుంది.

# పచ్చికొబ్బరితో పసందుగా..





ప్రకృతిలో లభించే వాటిల్లో మధుర మైనది కొబ్బరికాయ. కొబ్బరి నీళ్లు శరీరంలో వేడిని తగ్గించి, వ్యాధి నిరోధకశక్తిని పెంచుతాయి. అలాగే పచ్చికొబ్బరిలో అధిక మొత్తంలో యాంటీ వైరల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరంలో నీటిశాతం తగ్గిపోకుండా కాపాడుతుంది. దీనిలో విటమిన్ ఎ,బి,సి, థయామిన్, రైబోఫ్లెవిన్, నియాసిన్, క్యాల్షియం, కార్బోహైడ్రేట్లు, ఐరన్ పుష్కలంగా లభిస్తాయి. తరుచుగా కొబ్బరిని ఆహారంలో తీసుకునేవారికి మలబద్ధకం, థైరాయిడ్ సమస్యలు రావు. అయితే కొబ్బరితో ఎక్కువగా పచ్చడి, కొబ్బరి అన్నం, కొబ్బరి లౌజు, ఉండలు చేసుకోవటం తెలుసు. వాటితోపాటు మరిన్ని రకాల స్వీట్లు చేసుకోవచ్చు. అవి ఎలా తయారుచేయాలో తెలుసుకుందాం..

**జెల్లీ.. : కావల్సినవి : కొబ్బరికాయలు - రెండు, చక్కెర- ఒకటిన్నర టేబుల్ స్పూను, అగర్ అగర్ పౌడర్ - టేబుల్ స్పూను, కప్స్- ఆరు.**

**తయారీ :** కొబ్బరికాయలు పగలకొట్టి నీళ్లు తీసుకోవాలి. నలకలు, కొబ్బరి పలుకలు లేకుండా మరొక గిన్నెలోకి వడకట్టుకోవాలి. దాన్ని పొయ్యి మీద పెట్టి, చిన్న మంట మీద ఉంచాలి. తర్వాత చక్కెర వేసి కలపాలి. చక్కెర కరిగాక అగర్ అగర్ పౌడర్ వేసి తిప్పాలి. ఒక పొంగు వచ్చే వరకూ ఉంచి, దించి పక్కన బెట్టాలి. లేత పచ్చికొబ్బరికి వెనుక ఉండే పెళు సుభాగాన్ని తీసి, తెల్లగా ఉన్న కొబ్బరిని సన్నగా, పొడవుగా పలుకులుగా కట్ చేసుకోవాలి. దీన్ని అన్ని కప్పుల్లో కొంచెం కొంచెంగా వేసుకోవాలి. చల్లారిన కొబ్బరినీళ్ల మిశ్రమాన్ని అన్ని కప్పుల్లో పోసుకోవాలి. స్పూనుతో ఒకసారి కలపాలి. దాంతో



అడుగున ఉన్న కొబ్బరి పలుకులు పైకి వస్తాయి. కప్పులన్నీ ఫ్రీజ్‌లో 15 నిమిషాలు పాటు ఉంచాలి. తర్వాత బయటకు తీయాలి. అంతే కొబ్బరి జెల్లీ రెడీ. ఇటీవల చాలా ఫంక్షన్స్‌లో పసందైన స్వీటు ఇది.

**జున్ను.. : కావల్సినవి : కొబ్బరికాయ-1, నీళ్లు- మూడు కప్పులు, బెల్లం- ముప్పావు కప్పు, బియ్యం పిండి- అరకప్పు యాలకులు- మూడు.**

**తయారీ :** చిప్పల్లో ఉన్న కొబ్బరిని తీయాలి. కొబ్బరి వెనుక బ్రౌన్‌కలర్‌లో ఉన్న పెళుసు భాగాన్ని తొలగించాలి. కొబ్బరిని చిన్న చిన్న ముక్కలుగా కోసి, మిక్సీజార్‌లో వేయాలి. కప్పు నీళ్లు పోసి, గ్రైండ్ చేయాలి. యాలకులు వేసి, మరొక కప్పు నీళ్లు పోసి మెత్తగా గ్రైండ్ చేయాలి. ఒక గిన్నెపై మెత్తటి క్లాత్ వేసి, మిశ్రమాన్ని వడకట్టుకోవాలి. కొబ్బరిపాలు గిన్నెలోకి వస్తాయి. క్లాత్‌లో కొబ్బరిపొడి మిగులుతుంది. దీన్ని మరోసారి మిక్సీలో వేసి, కప్పు నీళ్లు పోసి గ్రైండ్ చేయాలి. దీన్నీ వడకట్టుకోవాలి. మిగిలిన కొబ్బరిపొడిని పారయకుండా కూరల్లో వాడుకోవచ్చు.

వచ్చిన కొబ్బరిపాలను మందపాటి గిన్నెలోకి తీసుకొని, పొయ్యి మీద పెట్టి. మరగనివ్వాలి. తర్వాత బెల్లం వేసి, కలపాలి. బియ్యంపిండిలో కొద్దిగా కొబ్బరిపాలు పోసి, కలపాలి. ఈ మిశ్రమాన్ని పొయ్యి మీద ఉన్న పాకంలో పోయాలి. ఈ మిశ్రమం చిక్కబడేంత వరకూ కలుపుతూ ఉండాలి. సుమారు అరగంట పడుతుంది. దీన్ని ఒక గిన్నెలోకి తీసుకొని, రెండు గంటల పాటు ఆరనివ్వాలి. అంతే స్పాంజిలాంటి కొబ్బరి జున్ను రెడీ.

**బర్ఫీ.. : కావల్సినవి : కొబ్బరికాయ - పెద్దది ఒకటి, పాలు- అరలీటరు, పంచదార- ఒకటిన్నర కప్పు, నెయ్యి- నాలుగు టేబుల్‌స్పూన్లు,**

**తయారీ :** చిప్పల్లో ఉన్న కొబ్బరిని తీయాలి. కొబ్బరి వెనుక బ్రౌన్‌కలర్‌లో ఉన్న పెళుసు భాగాన్ని తీసేయాలి. కొబ్బరిని చిన్నచిన్న ముక్కలుగా కోసి, మిక్సీజార్‌లో వేసి మెత్తగా గ్రైండ్ చేయాలి. మందపాటి గిన్నె పొయ్యి మీద పెట్టి, పాలు పోయాలి. చిన్న మంట మీద వేడి చేసుకోవాలి. అందులో పంచదార వేసి కలపాలి. కరిగాక, కొబ్బరి మిశ్రమాన్ని వేసి కలపాలి. కొద్దిగా దగ్గరపడ్డాక, నెయ్యి వేసి, కలపాలి. పొంగుతున్నప్పుడు మంట తగ్గించుకుంటూ, పెంచుకుంటూ మిశ్రమాన్ని కలుపుతూ ఉండాలి. గిన్నె అడుగంటకుండా జాగ్రత్తగా కలుపుతూనే ఉండాలి. మూత పెట్టకూడదు. సుమారు ముప్పావు గంట తర్వాత మిశ్రమం మరింత దగ్గరపడుతుంది. దాన్ని నెయ్యి రాసిన ఒకప్లేట్‌లోకి తీసుకొని, సమాంతరంగా సర్దాలి. గంట చల్లారినివ్వాలి. అంతే మెత్తని పాలకోవాలాంటి కొబ్బరిబర్ఫీ రెడీ.



## ఆపిల్ కొత్త 'విజన్ ప్రో'
# ఏఆర్ హెడ్‌సెట్



టెక్ దిగ్గజం యాపిల్ ఎట్టకేలకు తన మొదటి ఆగ్మెంటెడ్ రియాలిటీ హెడ్‌సెట్ 'ఆపిల్ విజన్ ప్రో'ను ఇటీవల జరిగిన 2023 వరల్డ్‌వైడ్ డెవలపర్స్ కాన్ఫరెన్స్‌లో విడుదల చేసింది. దీనికి సంబంధించిన వీడియోను ఆ సంస్థ సిఈవో టిమ్ కుక్ తన ట్విటర్ ఖాతాలో పోస్ట్ చేశారు. ఇది డబ్ల్యుడబ్ల్యుడిసిలో హైలైట్‌గా నిలిచింది. ఆగ్మెంటెడ్ రియాలిటీ (ఏఆర్), వర్చువల్ రియాలిటీ (విఆర్) రెండింటినీ ఇది సపోర్ట్ చేస్తుంది. దీని కుడివైపున వుండే డయల్ ద్వారా ఏఆర్, విఆర్ మోడ్‌లకు మార్చుకోవచ్చు. ఈ ఏఆర్/విఆర్ ప్లాట్‌ఫామ్ వినియోగదార్లకు సరికొత్త అనుభూతినిస్తుందని యాపిల్ చెబుతోంది. ఈ హెడ్‌సెట్‌లో ప్రో మిక్స్‌డ్ రియాలిటీ హెడ్‌సెట్లో రెండు మైక్రో ఓఎల్ఈడీ డిస్‌ప్లేలు ఉండనున్నాయి. దీన్ని కంటిచూపుతో కంట్రోల్ చేయవచ్చునని యాపిల్ చెబుతోంది. దీనిలోని ఐ సైట్ అనే ఫీచర్ ద్వారా తమ చుట్టూ ఏం జరుగుతుందో కూడా వినియోగదారులు తెలుసుకోవచ్చు. 23 మిలియన్ పిక్సెల్స్‌ను ఇది సపోర్ట్ చేయనుంది. కస్టం 3డీ లెన్స్ ద్వారా ఏఆర్ కంటెంట్‌ను పొందవచ్చు. హైస్పీడ్ ప్రధాన కెమెరాలు ఉన్న ఫుల్ సెన్సార్లు, హ్యాండ్ ట్రాకింగ్ కోసం కింద వైపు కెమెరాలు, ఐఆర్ ఇల్యూమినేటర్లు, సైడ్ కెమెరాలు ఇందులో అందించనున్నారు. హ్యాండ్ ట్రాకింగ్ కోసం, డివైస్ కింద స్పేస్ కోసం ప్రత్యేకంగా లిడార్ స్కానర్, ట్రూడెప్త్ కెమెరాలు ఉండనున్నాయి. రెండు ప్రత్యేకమైన యాంప్లిఫైడ్ డ్రైవర్స్ ద్వారా స్పేషియల్ ఆడియో అందించనున్నట్లు యాపిల్ తెలిపింది.

# ఆ పట్టణంలో పిల్లలకు
## స్మార్ట్‌ఫోన్లు నిషేధం



ఐర్లాండ్‌లోని గ్రేస్టోన్ పట్టణంలోని ప్రాథమిక పాఠశాల పిల్లలకు స్మార్ట్‌ఫోన్‌లను నిషేధించనున్నారు. పాఠశాలల్లో, ఇళ్లలో, ప్రతిచోటా ఫోన్‌లను నిషేధించాలని పేరెంట్స్ అసోసియేషన్ కోరుతోంది. ఈ నిషేధం పిల్లల మానసిక ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడంలో సహాయపడుతుందని ఆ పట్టణ పౌరులు అభిప్రాయపడుతున్నారు. పిల్లల అమాయ కత్వాన్ని ఎంత కాలం కాపాడుకోగలిగితే అంత మంచిదని, స్మార్ట్‌ఫోన్‌లు పిల్లలను అడల్ట్ కంటెంట్ వైపు దృష్టి మళ్లిస్తున్నాయనే ఉద్దేశ్యంతోనే తల్లిదండ్రులు ఈ రకమైన నిర్ణయానికి వచ్చినట్లు చెబుతున్నారు. అధిక మొబైల్ వాడకం వల్ల పిల్లల జీవనశైలి మారిపోతుందని.. వీటి కారణంగా ఊబకాయం, ఆకలి లేకపోవడం, చిరాకు వంటి సమస్యలు తెరపైకి వస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. వర్చువల్ ప్రపంచం అంటే స్క్రీన్ ముందు ఎక్కువ సమయం గడపడం ద్వారా, పిల్లలు క్రీడలు, శారీరక శ్రమ, వ్యక్తులతో సంభాషించడం, జీవితంలో ఉపయోగపడే అనేక నైపుణ్యాలను నేర్చుకోవడంలో ఎక్కువ సమయాన్ని వెచ్చించలేకపోతున్నారు. చిన్న వయసులోనే పిల్లలకు ఫోన్ అందజేయడం వల్ల వారి మానసిక వికాసం దెబ్బతింటున్నదని పలు పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. మార్చి 2022లో వచ్చిన ఒక నివేదిక ప్రకారం... భారత్‌లోని 24 శాతం మంది పిల్లలు నిద్రపోయే ముందు స్మార్ట్‌ఫోన్‌లను తనిఖీ చేస్తున్నారని, 37శాతం మంది పిల్లలు ఏకాగ్రతతో పోరాడుతున్నారని భారత ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ పార్లమెంటులో నివేదించింది. అందువల్ల చిన్న పిల్లలకు స్మార్ట్‌ఫోన్‌లు ఇచ్చే విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తపడాలని, పిల్లల మానసిక వికాసం పెంపొందించే వైపు వారిని ప్రోత్సహించాలని నిపుణులు చెబుతున్నారు.

# ఇదో ఎల్‌జిబిటీ పక్షి..!



మనుషుల్లో ట్రాన్స్‌జెండర్స్ ఉంటారుగానీ, ఈ పక్షుల్లో ఉండటమేమిటా అని ఆశ్చర్యపోతున్నారా? ఆశ్చర్యం ఏమీ లేదు.. ఇది వాస్తవమే. పెన్సిల్వేనియాకు చెందిన ఒక పక్షుల ఫోటోగ్రాఫర్ ఆడ, మగ లక్షణాలు రెండూ ఉన్న ఒక పక్షిని గుర్తించారు. ఆ పక్షిపేరు నార్తర్న్ కార్డినల్. ఇలాంటి పక్షులు చాలా అరుదుగా కనిపిస్తాయి. 'వీటిలో మగ కార్డినల్ పక్షులు ముదురు ఎరుపు రంగులో ఉంటాయి. ఆడ పక్షులు లేత గోధుమ రంగులో ఉంటాయి. కానీ, ఇలా ఆడామగా రెండు లక్షణాలున్న పక్షులు కనిపించడం అరుదు' అని రిటైర్డ్ పక్షి శాస్త్రవేత్త జేమీహిల్ చెప్పారు. మొదట్లో ఈయన పక్షి ఈకల్లో ఏర్పడిన పిగ్మెంటేషన్ వలన అలా అయిందేమోనని భావించారు. కానీ. మొబైల్ ఫోనులో తీసిన ఫోటోలను చూసిన తర్వాత ఇది గ్యాన్డ్రోమోర్ఫిజం అనే లక్షణం అని నిర్ధారించుకున్నారు. అలాంటప్పుడే పక్షికి అండాశయాలు, వృషణాలు కూడా ఉంటాయి. ఈ భాగాలు పని చేస్తాయి కూడా. ఈ కార్డినల్ పక్షి కనిపించిన ఇంటికి ఆయన వెళ్లారు. ఆ విచిత్రమైన పక్షిని ఆయన వెళ్లిన గంటలోనే చిత్రీకరించగలిగారు. 'నేను ఆ చిత్రాలను తీసిన తర్వాత నా గుండె మరో ఐదు గంటల పాటు వేగంగా కొట్టుకుంటూనే ఉంది. నేను ఇంటికి తిరిగి వచ్చి, ఆ ఫోటోలన్నింటినీ చూసేవరకు అదే స్థితి కొనసాగింది' అని హిల్ వివరించారు. 'నేను రెండు దశాబ్దాల నుంచి అంతరించిపోయిన ఐవరీ బిల్డ్ ఉడ్‌పెకర్ కోసం వెతుకుతున్నాను. చాలా సాధారణంగా ఇంటి వెనకాల కనిపించే ఈ పక్షిని చిత్రీకరించడం నాకు చాలా ఉత్సాహంగా అనిపించింది. అది చూస్తున్నప్పుడు నాకు ఉడ్‌పెకర్ దొరికినట్లు అనిపించింది' అని చెప్పారు. 'ఆడ, మగ లక్షణాలతో ఉండే పక్షులు ఉండటం చాలా అరుదైన విషయం అని వెస్టర్న్ ఇల్లినోయి యూనివర్సిటీ ప్రొఫెసర్ బ్రెయిన్ పీర్ చెప్పారు. ఆయన అమెరికాలో నార్తర్న్ కార్డినల్స్‌లో ఉండే ఉభయ లింగత్వం గురించి సర్వే చేశారు. అయితే, ఈ విషయం చాలా పక్షుల్లో గుర్తించడం కూడా జరగదు' అని ఆయన అన్నారు. కణాలలో అసమ విభజన జరిగినప్పుడు ఈ పరిణామం ఏర్పడుతుందని ఆయన చెప్పారు. జేమీ హిల్ గత 48 ఏళ్లుగా పక్షులపై అధ్యయనం చేస్తున్నారు. 'ఒక అండం దానితో కలిసి ఉండే పోలార్ శరీరం వేరే వీర్యంతో ఫలదీకరణం చెందుతాయి. అలా పుట్టినప్పుడు ఆడ, మగ లక్షణాలతో జన్మిస్తారు' అని ఆయన చెప్పారు. 'ఈ ప్రాంతంలో ఇలా కనిపించిన పక్షి ఇది మొదటిది కాదని. ఇలాంటి పక్షిని 2019లో ఒక జంట కనిపెట్టారని నేషనల్ జియోగ్రఫిక్ ఛానల్ తెలిపింది. అదే కార్డినల్ పక్షి తిరిగి కనిపించిందేమో!' అని హిల్ అన్నారు.

# నడక మంచిదే..!



నడక ఒక సహజమైన చర్య. ఎలాంటి డబ్బు ఖర్చు పెట్ట కుండా చేసే వ్యాయామం కూడా. అంతేకాదు మనం పనిమీద ఊరు వెళ్లినా, ఉదయం వేళ కుదరకపోయినా.. వీలుచేసుకుని ఎక్కడైనా, ఏ సమయంలోనైనా ఈ వ్యాయామం చేయవచ్చు. అయితే ఖాళీ కడుపుతో చేయడం అనేది ఆరోగ్యం. నడక అనేది ఒక ఏరోబిక్ చర్య. శరీరంలోని అనేక కండరాలు దీనికి ప్రతిస్పందిస్తాయి. నడక వల్ల చాలా ఆరోగ్య ప్రయోజనాలే కలుగుతాయి. నష్టాలు చాలా చాలా తక్కువ. సాధారణం కంటే ఎక్కువ వేగంగా, ఎక్కువ దూరం నడవడం వల్ల ఇంకా ఎక్కువ ప్రయోజనాలను పొందవచ్చు. అవేంటో తెలుసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకుందాం.. అందుకే బద్ధకించకుండా రోజూ కనీసం అరగంటైనా నడవండి.

**1. గుండెకు మంచిది**

నడక వల్ల గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ముప్పు తగ్గుతుంది. రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది. వేగంగా నడవడం వల్ల గుండెకు, శ్వాసవ్యవస్థకు ప్రయోజనం కలుగుతుంది. ఏంగ్జయిటీ, డిప్రెషన్‌తో బాధపడేవారికి నడక మరింత మంచిది.

**2. ఎముకలకు బలం**

నడవడం వల్ల శరీరంలోని ఎముకలు పటిష్టంగా మారతాయి. కొందరిలో ఎముకలు పెళుసుగా మారడాన్ని నడకతో నివారించవచ్చు.

**3. కండరాలు పటిష్టపడతాయి**

రోజూ నడిస్తే శరీరంలోని కండరాలు పటిష్టంగా మారతాయి. నడక శరీరాన్ని సమతుల్యంగా ఉంచుతుంది. అంతేకాదు శరీరానికి సరైన ఆకృతి వస్తుంది.

**4. కేలరీలు తగ్గుతాయి**

బరువు తగ్గడానికి నడక ఒక మంచి మార్గం. నడక వల్ల క్యాలరీలు ఖర్చవుతాయి. ఫలితంగా బరువు తగ్గవచ్చు.

**5. చక్కెరస్థాయిల నియంత్రణ :** నడక వల్ల శరీరంలో చక్కెర స్థాయిల్ని అదుపుచేయొచ్చని అనేక అధ్యయనాల్లో తేలింది. నడక వల్ల కొవ్వు పేరుకోదు. గుండెజబ్బులు, డయాబెటిస్, కాలేయ వ్యాధులకు కొవ్వు పేరుకుపోవడమే కారణం. ఇన్సులిన్‌కు శరీరం స్పందించే తీరునూ నడక మెరుగుపరుస్తుంది.


**6. జీవితకాలం పెరుగుతుంది**

నడక జీవితకాలాన్ని పెంచుతుంది. నడక వల్ల 16-20 ఏళ్లు అదనంగా జీవించవచ్చు. ఎంత ఎక్కువగా నడిస్తే, మరణాన్ని అంత దూరంగా తరిమేయవచ్చు.

**7. మానసిక ప్రశాంతత**

నడక కేవలం శరీర దారుఢ్యాన్ని పెంచడమే కాదు, మానసిక ఆరోగ్యాన్నీ మెరుగుపరుస్తుంది. డిప్రెషన్ విషయంలో నడక అనేది ఒక యాంటీ డిప్రెసెంట్‌గా పనిచేస్తుంది.

## నేను చూడని ప్రపంచాన్ని నా బొమ్మలు చూస్తున్నాయి



గోలు బొమ్మలు తయారు చేయడం అంటే ... కదలకుండా గంటల తరబడి కూర్చోవాలి. అందుకు ఎముకలు, శరీరం ఎంతో సపోర్టు ఉండాలి. కాని కోయంబత్తూరుకు చెందిన రాధిక చిన్నతనం నుంచి ఎముకల వ్యాధితో బాధపడుతోంది. వరసగా శస్త్రచికిత్సలు చేయించుకుంది. మంచం మీద ఉండే పట్టుదలగా చదువుకుంది.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాం సుందర్ రెడ్డి



**చీపురుపల్లి, ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్) :** చీపురుపల్లి మండలం రావివలస పంచాయతీలో ఫైలపేట గ్రామాన్ని జిల్లా కలెక్టర్ రాం సుందర్ రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ నెల 28న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు లబ్ధిదారులకు పింఛన్లు అందజేయడానికి రానున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే ముఖ్యమంత్రి పర్యటనకు వచ్చే వీవీఐపీ, వీఐపీ వాహనాల పార్కింగ్‌కు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ చర్చించారు. అనంతరం కలెక్టర్ ఫైలపేట గ్రామంలోని పింఛన్ లబ్ధిదారులతో మాట్లాడారు. కలెక్టర్ వెంట జిల్లా సంయుక్త కలెక్టర్ సేదు మాధవన్, చీపురుపల్లి ఆర్డీవో ప్రమీల గాంధీ, డీఎస్పీ ఎన్ రాఘువులు, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

## భీమిలి జోనల్ కమిషనర్ గా విజయ్ కుమార్



**భీమునిపట్నం ఫిబ్రవరి 23 నేటి మనదేశమ్ :** జోన్ 1 కమిషనర్ గా మేకల విజయ్ కుమార్ సోమ వారం పదవీ బాధ్యతలు చేపట్టారు. నూతన కమి షనర్ కు సహచర సిబ్బంది ఘనంగా స్వాగ తం పలికారు. విజయ నగరం జిల్లా ఎస్ కోట, విశాఖ జిల్లా పాడేరు మండలాలలో ఎంపీడీవో గా విధులు నిర్వర్తించారు. పాడేరు నుండి ఎన్నికలవేళ జిల్లా పరిషత్ కు తాత్కాలిక బదిలీపై ఎఓగా వెళ్లారు. స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ్ జిల్లా కోఆర్డినేటర్, ఇంచార్జ్ డిప్యూటీ సీఈవోగా బాధ్యతలు చేపట్టారు. 2022 సంవత్సరంలో జడ్పీ సీఈఓ గా జిల్లాల పునర్విభజన సమయంలో విధులు నిర్వర్తించారు. అక్కడనుండి పద్మనాభం ఎంపీడీవో గా పనిచేసి ఎన్నికల సమయంలో కాకినాడ జిల్లా శంఖవరం ఎంపీడీవో గా బదిలీపై వెళ్లారు. ఎన్నికల అనంతరం పద్మనాభం ఎంపీడీవో గా పనిచేస్తున్న సమయంలో 2025 సెప్టెంబర్ లో డిడిఓ గా పదోన్నతి పొంది వైఎస్ఆర్ జిల్లా ప్రస్తుత పోలవరం జిల్లా చింతూరు కు బదిలీపై వెళ్లారు. సుమారు అయిదు నెలల అనంతరం విశాఖ జిల్లా భీమునిపట్నం జోన్ వన్ కార్యాలయం కమిషనర్ గా బదిలీపై వచ్చారు. .

## రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

### గతంలోనే అసెంబ్లీలో తీర్మానం: మంత్రి పార్థసారథి



**నూజివీడు, ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్) :** రజకులను ఎస్సీ జాబితాలో చేర్చేలా కూటమి ప్రభుత్వం కేంద్రాన్ని ఒప్పించాలని ఏలూరు జిల్లా రజక మహాసభ విజ్ఞప్తి చేసింది. ఆదివారం ఏలూరు జిల్లా నూజివీడులో జరిగిన జిల్లా రజక ఆత్మీయ మహాసభలో పాల్గొన్న రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథికి ఈ మేరకు విన్నవించారు. మంత్రి పార్థసారథి మాట్లాడుతూ టీడీపీకి బీసీలతో ఉన్న అనుబంధం ఎవరూ విడదీయలేదని పేర్కొంటూ.. గతంలోనే టీడీపీ హయాంలో.. రజకులను ఎస్సీల జాబితాలో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపినట్లు గుర్తుచేశారు. జగన్ పాలనలో బీసీలకు తీరని అన్యాయం జరగగా కూటమి పాలనలో బీసీలకు జరుగుతున్న మేళ్లను బీసీ వర్గాలు గమనించాలన్నారు. కూటమి ప్రభుత్వం పెట్టుబడులను ఆకర్షిస్తోందని, దీని వల్ల యువతకు ఉపాధి అవకాశాలు మరింత మెరుగవుతాయన్నారు. అయితే, విధ్వంసం తప్ప అభివృద్ధి చేయడం చేతకాని జగన్ ఈ ఫలాలు మనకు దక్కనీయకుండా గోబెల్స్ ప్రచారాలు చేస్తున్న విషయాన్ని ప్రజలు గమనించి కూటమి ప్రభుత్వానికి భవిష్యత్‌లో కూడా అండగా ఉండాలని మంత్రి కోరారు.

## అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలి



**ఆదోని :** ఏపీలో అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని ఆదోని నియోజకవర్గం భాజపా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి సోమవారం అసెంబ్లీలో మాట్లాడారు. కోవిడ్ బాధితులకు సహాయం కోసం ఈశ్రమ్ పోర్టల్‌ను అమల్లోకి తీసుకొస్తే, గత వైకాపా ప్రభుత్వంలో చాలా తక్కువ మంది పేర్లు నమోదు చేసుకున్నట్లు చెప్పారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల్లోనే 18 లక్షల మంది కార్మికులు పేర్లు నమోదు చేసుకోవడం హర్షించదగిన విషయమన్నారు. గత వైకాపా పాలనలో విశ్వకర్మ యోజన జీవనజ్యోతి అటల్ పెన్షన్ వంటి సంక్షేమ పథకాలు సైతం కార్మికులకు అందలేదన్నారు. ఆయుష్మాన్ భారత్ కింద కేంద్రం రూ.5 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.25 లక్షలు వైద్య సేవలు, ఎక్కడైనా రేషన్ తీసుకునే అంశంపై మంత్రి స్పందించాలని కోరారు.

# దేశ సంస్కృతి, సంప్రదాయాలు అంతరించే ప్రమాదం

- మతాలు, ఆధ్యాత్మిక క్షేత్రాలే గాడిలో పెట్టాలి
- కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కుశాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి



**మంత్రాలయం, ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్) :** దేశంలో సంస్కృతి, సంప్రదాయాలు, సనాతన ధర్మాలు అంతరించే ముప్పు ఉందని.., పుణ్యక్షేత్రాలు, ఆధ్యాత్మిక కేంద్రాలే గాడిలో పెట్టాలని కేంద్ర భారీ పరిశ్రమల, ఉక్కుశాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి అన్నారు. కర్నూలు జిల్లా మంత్రాల యంలో ఆదివారం గురువైభవోత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన యోగీంద్ర కళా మండపంలో భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రస్తుత కాలంలో చాలామంది కుటుంబ బాంధ వ్యాలకు దూరంగా ఉంటున్నారని గుర్తు చేశారు.

భార్యా భర్తలు, తల్లిదండ్రులు, కొడుకులు, కూతుళ్ల మధ్య అవగాహన లోపం, గౌరవం, భయం, భక్తి లేపోవడంతో మనభారత సంస్కృతికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతకుముందు కుమారస్వామి రాఘవేంద్ర స్వామిని దర్శించి, మూల బృందావనానికి విశేష పూజలు చేశారు. మఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు మెమెంటో, శేషవస్త్రం, ఫల, పుష్ప, మంత్రాక్షితలు, పరిమళ ప్రసాదం ఇచ్చి ఆశీర్వదించారు.

## తోలుబొమ్మలాట కళాకారులను ఆదుకోవాలి : అనిల్ కుమార్



**అమరావతి, ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్) :** తోలు బొమ్మలాట కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. విజయవాడలోని ఎంబివికెలో ఆంధ్రప్రదేశ్ తోలుబొమ్మలాట వృత్తి కళాకారుల సమాఖ్య రాష్ట్ర కమిటీ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తోలుబొమ్మలాట కళాకారులకు ఆర్‌టిసిలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలని, నెలకు రూ.10 వేలు పింఛను చెల్లించాలని కోరారు. జానపద కళాకారుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వీర్నాల కృష్ణ మాట్లాడుతూ.. తోలుబొమ్మలాట కళాకారుల పిల్లలకు వృత్తిపరమైన శిక్షణ శిబిరాలను నిర్వహించాలని, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి అవసరమైన పరికరాలు సబ్సిడీపై అందించాలని పేర్కొన్నారు. రాష్ట్ర కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు అనపర్తి ఏడుకొండలు వెల్లడిస్తూ.. తోలుబొమ్మలాట కులస్తులను బిసి(ఎ) జాబితాలో చేర్చాలని కోరారు. దేవాదాయ ధర్మాదాయ, వైద్యారోగ్యశాఖలో నిర్వహించే కళారూపాలను ప్రదర్శించేందుకు అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. తోలుబొమ్మలాట కళాకారులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో అన్ని జిల్లాల నుంచి రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పేదలకు పట్టాల పంపిణీ



**గోపాలపట్నం :** పశ్చిమ నియోజకవర్గ కార్యాలయం పరిధిలో ఒక సెంటు భూమి లబ్ధిదారులకు ప్రభుత్వ విప్ గణబాబు పట్టాలను పంపిణీ చేశారు. ఆ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ, గత వైసిపి ప్రభుత్వంలో ఎటువంటి పురోగతి లేకుండా టిడ్కో ఇళ్లను, ఒక సెంట్ భూమిని లబ్ధిదారులకు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వదిలేశారని తెలిపారు. త్వరలో టిడ్కో ఇళ్లకు ఎంపికైన లబ్ధిదారులు గృహ ప్రవేశాలు జరుపుకుంటారని చెప్పారు. ఒక సెంటు భూమికి పట్టాలు పొందిన లబ్ధిదారులు గణబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 90వ వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ, ఎపిడిఒ చిరంజీవి, కూటమి నాయకులు నారిపిన్ని సత్తిరాజు, యలమంచిలి ప్రసాద్, కంపర ఆనంద్, బంగారు తులసిరామ్, శరగడం అరుణ్, నాగులపల్లి లతకుమార్, కనకకుమార్, పట్నాల అరుణ్ కుమార్, దాడి సురేష్, పిడుగు మంగలక్ష్మి, కవిత తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆత్మ రక్షణ కు మార్షల్ ఆర్ట్స్ ఒక ఆయుధం

### డైరెక్టర్ ఎ.చంద్రశేఖర్



**భీమునిపట్నం ఫిబ్రవరి 23 నేటి మనదేశమ్ :** తగరపువలస అవంతి ఇంజినీరింగ్ కళాశాల లో జె.యన్.టు.యు.జి.వి. యూనివర్సిటీ పరిదిలో ఉన్న ఆరు జిల్లాల ఇంటర్, ఇంజినీరింగ్ కళాశాల ల బాలుర బాలికల కరాటే,బాలికల టైక్వాండో సెలక్షన్ ట్రైల్స్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం కి ముఖ్య అతిథిలు గా అవంతి కళాశాల డైరెక్టర్ డా.ఎ.చంద్ర శేఖర్, ప్రిన్సిపాల్ మురళీ కృష్ణ లు హాజరయ్యారు.అనంతరం కరాటే,టైక్వాండో సెలక్షన్ ట్రైల్స్ ను ప్రారంభించారు.ఈ ట్రైల్స్ లో తొమ్మిది కళాశాల ల నుంచి కరాటీ తరుపున 27 మంది, టైక్వాండో తరుపున 11 మంది పాల్గొన్నారు. ఆసక్తికరంగా సాగిన పోటీలను వీక్షకులు ఆశక్తి తో తిలకించారు.ఈ ట్రైల్స్ కి కరాటీ విభాగం నుంచి వి.యన్.డి ప్రవీణ్, మూర్తి, అప్పారావు,రెమో యాదవ్ లు, తైక్వాండో విభాగం నుంచి వేణు గోపాల్ రావు, సురేష్,న్యాయ నిర్ణేతలు గా వ్యవహరించారు. అవంతి కశాశాల డైరెక్టర్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ ఈరోజుల్లో మహిళలు పై అఘాయిత్యాలు ఎక్కువగా జరుగుతున్నాయి.వీటిని ప్రతి ఘటించడం లో కరాటే, టైక్వాండో లాంటి విద్యలు ఎంతో ప్రాముఖ్యత సంతరించు కుంటాయి అని అన్నారు.మహిళలకు ఇలాంటి పోరాట పటిమ గల విద్య సమాజం లో ఒక ఆయుధం గా ఉపయోగ పడతాయని ఉద్ఘాటించారు. ప్రిన్సిపాల్ మురళి కృష్ణ మాట్లాడుతూ చదువులు తో పాటు విద్యార్థులకు ఆత్మ రక్షణకు దోహదపడే ఇటువంటివి ఈవెంట్స్ అవంతి కళాశాల తరుపున నిర్వహించి విద్యార్థులు లో ఉన్న నైపుణ్యాన్ని బయటకు తీయాలనే ఆలోచన అని అన్నారు.కరాటే,టైక్వాండో లను ఎక్కడ పడితే అక్కడ ప్రదర్శించి జీవితాలను నాశనం చేసుకునే విధంగా కాకుండా,ఒక ఆత్మ రక్షణ విద్య లా చూడాలని సూచించారు.ఈ ట్రైల్స్ లో ఎన్నికైన వారిలో టైక్వాండో నుంచి బాలికలు మార్చి 16 నుంచి 20 వరకూ ఒరిస్సా రాష్ట్రంలో ఫకీర్ మోహన్ యూనివర్సిటీ లో జరుగు అఖిల భారత అంతర విశ్వ విద్యాలయం లో అలాగే మార్చి 17 నుంచి 21 వరకూ జరగబోయే కరాటీ పోటీ లలో నుంచి బాలురు బాలికలు మధ్య ప్రదేశ్ రాష్ట్రంలో గల భోపాల్ లో ఉన్న సాగి యూనివర్సిటీ లో పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎడ్మిన్ డైరెక్టర్ విశ్వ ప్రసాద్,డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ నాగ పూర్ణశ్రీ, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ రాము, పర్యవేక్షకులు మహేష్,సీనియర్ పిజికల్ డైరెక్టర్ కోలా చంద్ర శేఖర్,పిడి లు మద్దిల శంకర్,పైలా గాయిత్రి,జి.ప్రకాశమ్మ తధితరులు పాల్గొన్నారు.

### ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంకు 1 అర్జీ

**భీమునిపట్నం: ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్) :** జోనల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంకు1 అర్జీ వచ్చిందని జోనల్ కమిషనర్ విజయ్ కుమార్ తెలిపారు. పట్టణ ప్రణాళిక విభాగానికి 01తదుపరి చర్యలకు సంబంధిత శాఖాధిపతులకు పంపడం జరిగిందిని తెలిపారు.

## చంద్రబాబు, జగన్ వ్యాఖ్యలు అర్థరహితం

- ఏపిసిసి అధ్యక్షులు షర్మిల



**అమరావతి, ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్) :** బాధ్యత గురించి చంద్రబాబు, రాజకీయ ఐక్యత గురిచి జగన్ మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ షర్మిల విమర్శించారు. అస్తవ్యస్త సదస్సుతో 70 దేశాల ముందు దేశ ప్రతిష్టను దిగజార్చితే సిగ్గుపడాలని ఎందుకు అనిపించలేదని ఆదివారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. దేశ రైతుల ప్రయోజనాలు ఫణంగా పెట్టి, ట్రంప్ ఎదుట సాగిలపడ్డప్పుడే దేశ పరువు పోయిందన్నారు. అమెరికా ప్రయోజనం కోసం సున్నా సుంకాలకు ఒప్పుకున్నప్పుడే దేశ ప్రతిష్ట దిగజారిందని తెలిపారు. అగ్రరాజ్యంతో జరిగింది బ్లాక్ డీల్ అని, దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రమాదమని చెప్పే ప్రయత్నమే యువజన కాంగ్రెస్ చేసిందన్నారు. చంద్రబాబు, జగన్‌కు ఇది అర్థం కాకపోవడం వారి అవివేకమన్నారు.

## ఈ-గవర్నెన్స్‌పై ఏపీ సహకారం తీసుకుంటాం

- అధ్యయనానికి రాష్ట్రానికి బృందాన్ని పంపిస్తాం
- బాపట్ల కలెక్టర్‌తో గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్



**బాపట్ల, ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్) :** ఈ-గవర్నెన్స్‌ను ఆంధ్రప్రదేశ్ ఉపయోగించుకుంటున్న తీరు అద్భుతమని, ఈ విషయంలో ఏపీ ప్రభుత్వ సహకారం తీసుకోవడంతో పాటు అధ్యయనం కోసం త్వరలోనే ఓ అధికారిక బృందాన్ని పంపిస్తామని గోవా ముఖ్యమంత్రి ప్రమోద్‌సావంత్ తెలిపారు. టూరిజం పాలసీ కసరత్తులో భాగంగా గోవా పర్యటనలో ఉన్న బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ సారథ్యంలోని బృందం గోవా ముఖ్యమంత్రిని శనివారం మర్యాద పూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా తమ పర్యటనకు సహకరించినందుకు ఏపీ ప్రభుత్వం తరపున కలెక్టర్ గోవా ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. పర్యాటకంపై ఏపీ ప్రభుత్వం రూపొందించిన కాఫీటేబుల్ బుక్‌ను అందజేశారు. ఆతిథ్య రంగ అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న కృషిని గోవా సీఎం అభినందించారు. టూరిజం పాలసీలకు సంబంధించి పలు కీలక సూచనలను అందించారు. తీర ప్రాంతంలో సీఆర్‌జడ్ నిబంధనల అమలు విషయంలో పక్కాగా వ్యవహరించాలని, లేకుంటే భవిష్యత్‌లో న్యాయపరమైన చిక్కులు వచ్చే అవకాశం ఉందని సీఎం కలెక్టర్‌కు సూచించారు. గోవా ముఖ్యమంత్రిని శాలువాతో సత్కరించి వేంకటేశ్వరస్వామి ప్రతిమను జ్ఞాపికగా కలెక్టర్ అందించారు.

## ధ్యాన బుద్ధుడిని సందర్శించిన ఒడిశా యువత



**అమరావతి, ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్) :** ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలో కేంద్ర యువజన వ్యవహారాల క్రీడా మంత్రిత్వ శాఖ, మై భారత్ కేంద్రం గుంటూరు ఆధ్వర్యంలో శనివారం నుంచి నిర్వహిస్తున్న అంతరాష్ట్రీయ యువ మార్పిడి సమ్మేళన కార్యక్రమానికి ఒడిశాలోని సంబల్పూర్, బార్గర్గ్, కలహంది, బోలాన్గిర్, బాలాసోర్ జిల్లాల నుంచి 37 మంది యువతి, యువకులు హాజరయ్యారు. వీరంతా ఆదివారం అమరావతిలో ధ్యాన బుద్ధుడిని, అమరలింగేశ్వర స్వామి ఆల యం, అమరావతి మ్యూజియం, ఉండవల్లి గుహలను సందర్శిం చారు. గుంటూరు మై భారత్ కేంద్ర జిల్లా ఉప సంచాలకులు కిరణ్మయి దేవిరెడ్డి మాట్లాడుతూ అంతర్రాష్ట్ర యువతమధ్య జాతీయ ఐక్యత సమగ్రతను పెంపొందించే లక్ష్యంతో నిర్వ హిస్తున్నట్లు చెప్పారు. చారిత్రక, పర్యాటక పరంగా ప్రసిద్ధిగాంచిన అమరావతిని సందర్శించేందుకు ఒడిశా యువతకు అవకాశం వచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక జన చైతన్య సమితి కార్యాలయాన్ని ఒడిశా యువత సందర్శించి సంస్థ కార్యకలా పాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కోలాటం మాస్టర్ తుళ్ళూరి సాంబశివరావు నేతృత్వంలో పొందుగల మురళి కృష్ణ కోలాట బృందం కోలాటాన్ని ప్రదర్శించారు. జనచైతన్య సమితి వ్యవస్థాపకులు దాసరి విజరు బన్నీబాబు, వేలితోటి అనిల్ కుమార్,జయరావు పాల్గొన్నారు.

# వద్దే వద్దంటున్న అజిత్ ఫ్యాన్స్

తమిళ టాప్ స్టార్లలో ఒకడైన అజిత్‌కు వీరం, వేదాళం, విశ్వాసం చిత్రాలతో మరపురాని విజయాలు అందించాడు దర్శకుడు శివ. తమిళంలో ఒకప్పుడు పేరున్న సినిమాటోగ్రాఫర్ అయిన శివ.. తెలుగులో దర్శకుడిగా పరిచయం కావడం విశేషం. గోపీచంద్ హీరోగా శౌర్యం, శంఖం సినిమాలు తీశాడతను. తర్వాత సొంత భాషలో 'విక్రమార్కుడు' సినిమాను 'సిరుత్తై' పేరుతో రీమేక్ చేస్తే అది పెద్ద హిట్టయింది. ఆపై అతను సొంత కథలతో వీరం, వేదాళం, వివేగం, విశ్వాసం సినిమాలు తీశాడు. ఇందులో వివేగం మినహా సినిమాలు బ్లాక్ బస్టర్లు అయ్యాయి. ఐతే అజిత్‌కు మూడు హిట్లు ఇచ్చినా సరే.. తన విషయంలో అజిత్ ఫ్యాన్స్ నుంచి మిశ్రమ స్పందన వస్తుంటుంది. అజిత్‌ను ఒక మూసలోకి తీసుకెళ్లిపోయాడని.. రొటీన్ సినిమాలు తీసి విసిగించాడని అంటుంటారు. ఐతే అజిత్ కాకుండా శివ వేరే హీరోలతో సినిమాలు తీస్తే అస్సలు వర్కవుట్ కాలేదు. సూపర్ స్టార్ రజినీకాంత్‌తో తీసిన 'అన్నాత్తే', సూర్యతో చేసిన 'కంగువ' ఒకదాన్ని మించి ఒకటి డిజాస్టర్లు అయ్యాయి. దీంతో శివ పట్ల కోలీవుడ్లో బాగా వ్యతిరేకత వచ్చేసింది. తనతో సినిమా చేయడానికి స్టార్లు ఇప్పుడు భయపడుతున్నారు. ఇలాంటి టైంలో అజిత్ మళ్లీ అతడికి అవకాశమిచ్చినట్లుగా వార్తలు వస్తున్నాయి. వరుస ఫ్లాపుల తర్వాత గత ఏడాది 'గుడ్ బ్యాడ్ అగ్లీ'తో హిట్ ట్రాక్ ఎక్కాడు అజిత్. ఆ సినిమా అభిమానులకు గొప్ప ఊరటనిచ్చింది. ఐతే ఆ సినిమా తీసిన ఆధిక్ రవిచంద్రన్‌తోనే ఇంకో సినిమాను అజిత్ లైన్లో పెట్టాడు. కానీ ఇప్పుడేమో లైనప్ మారిందంటున్నారు. మధ్యలోకి శివ సినిమా వచ్చిందని.. దాన్నే ముందుకు తీసుకెళ్తున్నాడని.. ఆ తర్వాతే ఆధిక్ సినిమా ఉంటుందని అంటున్నారు. కానీ అజిత్ ఫ్యాన్స్ దీని పట్ల నెగెటివ్‌గా స్పందిస్తున్నారు. శివ మళ్లీ రొటీన్ సినిమా తీస్తాడని.. ఫామ్‌లో లేని అతడితో మళ్లీ జట్టు కట్టడం అవసరమా అని ప్రశ్నిస్తున్నారు. లేక లేక ఒక పెద్ద హిట్ ఇచ్చిన ఆధిక్‌ను వదిలేసిన శివతో వెళ్లడాన్ని వాళ్లు అంగీకరించలేకపోతున్నారు. మారుతితో ప్రభాస్ సినిమా చేస్తుంటే ఫ్యాన్స్ వ్యతిరేకించినట్లే.. అజిత్ అభిమానులు కూడా ఇప్పుడు శివ సినిమా విషయంలో నెగెటివ్‌గా స్పందిస్తున్నారు.






## బలవంత్ బిజినెస్ వర్కౌట్ అయ్యిందా



మొన్న శుక్రవారం విడుదలైన సినిమాల్లో ప్రమోషన్ల పరంగా బాగా హడావిడి చేసింది హే బలవంత్ ఒక్కటే. మిగిలినవి కూడా పబ్లిసిటీ చేశాయి కానీ దీని మీద వచ్చిన అటెన్షన్ వేరేవాటికి రాలేదన్నది వాస్తవం. అయితే ఫోకస్ బాగానే పడింది కానీ బాక్సాఫీస్ దగ్గర బలవంత్ సౌండ్ ఏమంత బిగ్గరగా లేదు. నిన్న ఆదివారం అయినప్పటికీ చాలా చోట్ల ఆక్యుపెన్సీలు సగం కంటే తక్కువ స్థాయిలో ఉన్నాయి. సాయంత్రం క్రికెట్ మ్యాచ్ ప్రభావం కొంత ఉందనుకున్నా.. ఉదయం, మధ్యాన్నం షోలలో కూడా మేజిక్ జరగలేదు. హైదరాబాద్ లాంటి నగరాల్లో జనాలు కనిపించగా బిసి సెంటర్స్ లో మాత్రం బలవంత్ ఎదురీదుతున్న వైనం స్పష్టం. ముఖ్యంగా బిజినెస్ బిజినెస్ అంటూ టీమ్ తెగ ఊదరగొట్టిన పాయింటే ఫ్యామిలీ ఆడియన్స్ ని దూరం చేసినట్టుగా కనిపిస్తోంది. దర్శక నిర్మాతలకు అది క్రియేటివ్ గా అనిపించి ఉండొచ్చు కానీ నరేష్ తో చేయించిన వ్యాపారం ఏదైతే ఉందో అది కుటుంబాలు అంగీకరించేది కాదు. దానికి జస్టిఫికేషన్, ఎమోషన్స్ తగినంత జోడించినా అవి పూర్తి కన్విన్సింగ్ గా లేకపోగా సదరు బిజినెస్ ని సమర్థించుకునేందుకు పడిన ప్రయాస ప్రభావం చూపించింది. ట్రేడ్ టాక్ ప్రకారం వీకెండ్ వరకు హే బలవంత్ వరల్డ్ వైడ్ గ్రాస్ అయిదు కోట్లు దాటిందట. ఇలా అయితే బ్రేక్ ఈవెన్ ఇంకా దూరంలో ఉన్నట్టే ఈ శుక్రవారం విష్ణు విన్యాసం రిలీజవుతున్న నేపథ్యంలో హే బలవంత్ వీక్ డేస్ లో ఏం చేస్తుందనేది చూడాలి. బాక్సాఫీస్ తత్వం బోధ పడిందో ఏమో ప్రస్తుతానికి టీమ్ అయితే ప్రచారాన్ని ఆపేసింది. నిర్మాత చెప్పిన ప్రకారం ఓవర్సీస్ లో వన్ మిలియన్ దాటాలి కానీ ప్రస్తుతం సగానికే పోరాడుతున్న వైనం స్పష్టం. అన్ని వర్గాలను మెప్పించే యునానిమాస్ టాక్ వస్తే వేరుగా ఉండేది కానీ ఇలాంటి రెస్పాన్స్ తోనే కొంచెం సమస్య ఉంటుంది. సుహాస్ కోణంలో చూస్తే గ్రాస్ పరంగా తనకిది పెద్ద నెంబర్ అవుతుందా లేదా అనేది వచ్చే వీకెండ్ తో తేలిపోతుంది. రాబోయే రెండు వారాలు శ్రీవిష్ణు డామినేషన్ ఉండటం ఖాయం.

# జననాగయన్... విజయ్ కీలక నిర్ణయం?

అంతా అనుకున్న ప్రకారం జరిగి ఉంటే.. తమిళ టాప్ స్టార్ విజయ్ చివరి చిత్రం 'జననాగయన్' విడుదలై ఆరు వారాలు దాటిపోయి ఉండాలి. కానీ జనవరి 9న సంక్రాంతి కానుకగా రావాల్సిన సినిమా.. సెన్సార్ సమస్యల వల్ల అనూహ్యంగా వాయిదా పడిపోయింది. వాయిదా అంటే రెండు మూడు రోజులే అని ముందు అనుకున్నారు. కానీ వారాలు గడిచినా ఆ సినిమా విడుదల కాలేదు. ఇంకో రెండు నెలల్లో తమిళనాట అసెంబ్లీ ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఫిబ్రవరిలో ఈ చిత్రాన్ని రిలీజ్ చేయడానికి చిత్ర బృందం విశ్వ ప్రయత్నం చేసింది. కానీ కుదరలేదు. ఈ నెలలో రిలీజ్ లేదంటే.. ఇక ఎన్నికలయ్యే వరకు సినిమా రాదని ఫిక్సయిపోవాల్సిందే. త్వరలో తమిళనాట ఎన్నికల కోడ్ రాబోతోంది. ఆ టైంలో ఇలాంటి పొలిటికల్ టచ్ ఉన్న సినిమాను రిలీజ్ చేయడం మరింత కష్టమవుతుంది. కాబట్టి అందరూ ఎన్నికల తర్వాతే ఈ సినిమా వస్తుందని ఒక నిర్ణయానికి వచ్చేశారు. ఏప్రిల్ మధ్యలో ఎన్నికలు జరగనున్నాయి. కాబట్టి వెంటనే ఆ నెల చివర్లో సినిమా రిలీజవుతుందేమో అనుకున్నారు ఫ్యాన్స్. కానీ తాజా సమాచారం ప్రకారం ఎన్నికలు అయిన వెంటనే కూడా సినిమా విడుదల కాబోదట. ఫలితాలు కూడా వచ్చాక, జూన్‌లో మంచి ముహూర్తానికి సినిమా విడుదల కానున్నట్లు తాజా సమాచారం. జూన్ 22న విజయ్ పుట్టిన రోజుకే 'జననాయగన్'ను రిలీజ్ చేయడానికి టీం ఒక నిర్ణయానికి వచ్చిందట. ఎన్నికల కోసం ఈ సినిమాను ఉపయోగించుకోవాలన్న విజయ్ కోరిక ఫలించలేదు. కాబట్టి ఎన్నికలు అయ్యాక ఎప్పుడు రిలీజైనా ఇబ్బంది లేదు. ఐతే ఫలితాలు వచ్చాయంటే అప్పుడు విజయ్ పవర్ ఫుల్ పొజిషన్లో ఉంటాడనే ఒక అంచనా ఉంది. ప్రభుత్వ ఏర్పాటులో కింగ్ మేకర్ అయ్యే అవకాశాలు కూడా ఉన్నాయి. అప్పుడు



'జననాయగన్'కు సెన్సార్ లేదా ఇంకే విధంగానూ అడ్డంకులు ఉండకపోవచ్చు. అంతకంటే ముందు రిలీజ్ చేస్తే మాత్రం చాలా సీన్లు, డైలాగులకు కత్తెర వేయాల్సి రావచ్చు. కాబట్టి ఆ అవకాశం ఇవ్వకుండా.. ఎన్నికల ఫలితాలు వచ్చాక, ఫ్యాన్స్ బాగా సెలబ్రేట్ చేసుకునే రోజైన జూన్ 22నే ఆ సినిమాను రిలీజ్ చేయడానికి విజయ్ అండ్ కో ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.



# బిజినెస్ న్యూస్



## లాభాలతో ముగిసిన సూచీలు.. 25,700 ఎగువకు నిఫ్టీ



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాలతో ముగిశాయి. పీఎస్‌యూ బ్యాంక్, హెల్త్‌కేర్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి. ట్రంప్ వివిధ దేశాలపై విధించిన సుంకాలు చెల్లుబాటు కావంటూ ఆ దేశ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కారణంగా ప్రపంచ మార్కెట్లతో పాటు మన సూచీలు రాణించాయి. సెన్సెక్స్ ఉదయం 82,906.83 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,814.71) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లో కదలాడిన సూచీ.. ఇంట్రాడేలో 83,486.15 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 479.95 పాయింట్ల లాభంతో 83,294.66 వద్ద ముగిసింది. నిఫ్టీ 141.75 పాయింట్ల లాభంతో 25,713 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.88గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, కోటక్ మహీంద్రా బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. క్వాలిటీ వాల్స్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, ట్రెంట్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 71.38 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 5147 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## సుప్రీంతీర్పు ఎఫెక్ట్..నేటి నుంచి ట్రంప్ టారిఫ్‌లు బంద్



ప్రపంచదేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎడాపెడా విధించిన టారిఫ్‌లు చెల్లవని అగ్రరాజ్య సుప్రీంకోర్టు ఇటీవల సంచలన తీర్పు వెలువరించింది. ఈ నేపథ్యంలో తీర్పునకు అనుగుణంగా అమెరికా యంత్రాంగం చర్యలు ప్రారంభించింది. సుప్రీంకోర్టు చెల్లవని చెప్పిన టారిఫ్ లను మంగళవారం నుంచి వసూలు చేయబోమని యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ ప్రకటించింది. 'అంతర్జాతీయ అత్యయిక ఆర్థిక అధికారాల చట్టం' (ఐఈఈపీఏ) కింద ట్రంప్ విధించిన టారిఫ్‌ల వసూళ్లను.. అమెరికా కాలమానం ప్రకారం ఫిబ్రవరి 24వ తేదీ నుంచి నిలిపివేయనున్నట్లు పేర్కొంది. ఇదే సమాచారాన్ని ఇప్పటికే దిగుమతిదారులకు అందజేసినట్లు తెలిపింది. అయితే, ఇప్పటివరకు దిగుమతిదారులు చెల్లించిన టారిఫ్‌లను రిఫండ్ చేస్తారా? లేదా? అన్నదానిపై కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ స్పష్టతనివ్వలేదు. ఈ టారిఫ్‌లు చెల్లవంటూ అమెరికా (ఖూూ) సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన మూడు రోజుల తర్వాత నిలిపివేతపై ప్రకటన వెలువడటం గమనార్హం. అధ్యక్షుడి అత్యవసర అధికారాల చట్టాన్ని వినియోగిస్తూ ప్రతీకార సుంకాలు విధించడాన్ని తప్పుబట్టిన అగ్రరాజ్య అత్యున్నత న్యాయస్థానం.. ఆ టారిఫ్‌లను రద్దు చేస్తూ ఫిబ్రవరి 20న తీర్పు వెలువరించింది. అయినప్పటికీ ట్రంప్ వెనక్కి తగ్గలేదు. ప్రపంచదేశాలపై 15 శాతం సుంకాలు విధిస్తున్నట్లు మళ్లీ ప్రకటన చేశారు. ఈ కొత్త టారిఫ్‌లు ఫిబ్రవరి 24వ తేదీ నుంచే అమల్లోకి వస్తాయని చెప్పినప్పటికీ.. ఇందుకు సంబంధించి ఎగ్జిక్యూటివ్ ఆదేశాలు ఇంకా జారీ కాలేదు. దీంతో కొత్త టారిఫ్‌లు రేపటి నుంచే వర్తిస్తాయా? లేదా అన్నదానిపై స్పష్టత లేదు. కాగా.. ఈ పరిణామాలతో భారత్‌పై సుంకాలు 50శాతం నుంచి 15 శాతానికి దిగొచ్చాయి.

## భారీగా పతనమైన ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ షేర్లు



ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ షేర్లు సోమవారం నాటి ట్రేడింగ్ ఆరంభం నుంచి భారీగా పతనం అవుతున్నాయి. ఒకానొక దశలో దాదాపు 20%శాతం పతనమయ్యాయి. ఆ తర్వాత కొద్దిగా కోలుకొన్నా.. భారీ నష్టాల్లోనే కొనసాగుతున్నాయి. తమ బ్యాంక్ చండీగఢ్ బ్రాంచిలో రూ.590 కోట్ల మేరకు కుంభకోణం జరిగినట్లు అనుమానిస్తున్నామని ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ ప్రకటించింది. గవర్నమెంట్ ఖాతాల నిర్వహణలో ఈ మోసం జరిగినట్లు భావిస్తున్నారు. ఫలితంగా ఇన్వెస్టర్లలో ఆందోళన తీవ్రమైంది. దీంతో నేడు ట్రేడింగ్ మొదలైన వెంటనే ఈ షేర్లు లోయర్ సర్క్యూట్‌ను తాకాయి. ఇక ఉదయం 11.08 సమయంలో 15.28శాతం నష్టంతో రూ.70.75 వద్ద ట్రేడవుతున్నాయి. హరియాణా ప్రభుత్వ విభాగం ఒకటి ఈ బ్యాంకులో తమ ఖాతాను క్లోజ్ చేసి నిధులను బదిలీచేయమని కోరగా ఈ కుంభకోణం వ్యవహారం వెలుగులోకి వచ్చింది. సదరు విభాగ పుస్తకాల్లో నగదు.. బ్యాంక్‌ఖాతాలో మొత్తానికి సరిపోలకపోవడంతో అనుమానాలు మొదలయ్యాయి. దీంతో హరియాణా ప్రభుత్వంలోని పలు శాఖలు తమ ఖాతాలను సరిచూసుకోవడం మొదలుపెట్టాయి. అయితే చండీగఢ్ శాఖలోని ఖాతాల్లోనే ఈ సమస్య ఉన్నట్లు తెలుస్తోంది.

## అత్యధిక బొగ్గు ఉత్పత్తి గనిగా గెవ్రా



కోర్బా: ఛత్తీస్‌గఢ్‌లో కోల్ ఇండియాకు చెందిన గెవ్రా గని, వచ్చే ఏడాది 63 మిలియన్ టన్నుల ఉత్పత్తిని సాధించడం ద్వారా, ప్రపంచంలోనే అత్యధిక బొగ్గు ఉత్పత్తి చేసే గనిగా అవతరిస్తుందని సౌత్ ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్ (ఎస్‌ఈసీఎల్) సీఎండీ హరీశ్ దుహాన్ వెల్లడించారు. కోల్ ఇండియా అనుబంధ సంస్థ అయిన ఎస్‌ఈసీఎల్ నిర్వహిస్తున్న గెవ్రా గని, మన దేశంలో అతి పెద్ద ఓపెన్‌కాస్ట్ బొగ్గు గని. 1981 నుంచి ఈ గనిలో తవ్వకాలు సాగుతున్నాయి. ఈ ఏడాది 56 మి.టన్నుల బొగ్గు ఇక్కడ వెలికి తీయనున్నారు. ఈ గని సామర్థ్యాన్ని సంవత్సరానికి 70 మి.టన్నులకు విస్తరించడానికి ఇప్పటికే పర్యావరణ అనుమతి లభించింది కూడా. వచ్చే ఏడాదిలో గెవ్రా గని 63 మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి, ప్రపంచంలోనే నంబర్ వన్ గనిగా మారుతుందని హరీశ్ ధీమా వ్యక్తం చేశారు. అమెరికా (వయామింగ్)లోని పౌడర్ రివర్ బేసిన్‌లో ఉన్న బ్లాక్ థండర్ గని 61–62 మి.టన్నుల ఉత్పత్తితో ప్రపంచంలోనే అతి పెద్ద బొగ్గు గనిగా ఉంది. దీని తర్వాత నార్త్ యాంటెలోప్ రోషెల్ గని ఉంది. గెవ్రా గని ప్రతిష్ఠాత్మక లక్ష్యానికి అవసరమైన 4 ముఖ్యమైన వనరులు – భూమి, యంత్రాలు, మానవ వనరులు, బొగ్గు స్వీకరించే వినియోగదార్ల గిరాకీ అని వివరించారు. కచ్చితమైన ముందస్తు ప్రణాళికతో, అవసరమైన అన్ని వనరులను తమ బృందం కలిగి ఉందని హరీశ్ పేర్కొన్నారు. తగినంత భూమి, అవసరమైన అన్ని పరికరాలు, బొగ్గు సరఫరా కాంట్రాక్టులు, వినియోగదార్ల నుంచి బొగ్గుకు గిరాకీ కూడా బలంగా ఉందని వెల్లడించారు. భారతీయ రైల్వేల మద్దతుతో బలమైన మౌలిక సదుపాయాలు బొగ్గు తరలింపునకు సహాయపడతాయని తెలిపారు. ఎస్‌ఈసీఎల్‌లోనే 700 మెగావాట్ల సౌర ప్రాజెక్టులను ఏర్పాటు చేయాలని కంపెనీ యోచిస్తోందని సీఎండీ తెలిపారు. ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ కోసం ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి ఖనిజాల్లో కొన్ని ప్రాజెక్టులను చేయడానికి కూడా జాయింట్ వెంచర్ ఏర్పాటు చేయాలనుకుంటున్నట్లు వివరించారు. '2026–27లో గెవ్రా గని నుంచి ఉత్పత్తిని 63 మి.టన్నులకు పెంచాలని మేం లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇది ప్రస్తుతం 62 మి.టన్నులు ఉత్పత్తి చేస్తున్న ప్రపంచంలోనే అతి పెద్దదైన అమెరికాలోని బ్లాక్ థండర్ గనిని అధిగమిస్తుంద'ని ఎస్‌ఈసీఎల్ ఏరియా జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ త్యాగి కూడా పేర్కొన్నారు.

# టీఎంసీ అగ్రనేత ముకుల్‌రాయ్ కన్నుమూత



కోల్‌కతా: కేంద్ర రైల్వే శాఖ మాజీ మంత్రి, తృణమూల్ కాంగ్రెస్ వ్యవస్థాపక సభ్యుడు ముకుల్ రాయ్ కన్నుమూశారు. కోల్‌కతా ఆసుపత్రులో చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున ఆయన తుదిశ్వాస విడిచారు. ముకుల్ రాయ్ వయస్సు 71 సంవత్సరాలు. అనారోగ్య కారణాలతో గత రెండేళ్లుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోమాలో ఉన్న తన తండ్రి గుండెపోటుతో కన్నుమూసినట్టు ముకుల్ రాయ్ కుమారుడు సుభాన్షు రాయ్ తెలిపారు.

సంతాపాల వెల్లువ : టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీకి అత్యంత నమ్మకస్థుడుగా, టీఎంసీలో రెండో శక్తివంతమైన నేతగా ముకుల్ రాయ్ పేరు పొందారు. బెంగాల్‌లో టీఎంసీని విస్తరించడంలో కీలక పాత్ర పోషించారు. బెంగాల్ రాజకీయ చాణక్యుడిగా ఆయనను పిలిచేవారు. ముకుల్‌రాయ్ మృతివార్త తెలియగానే ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సహా పలు పార్టీల నేతలు తీవ్ర సంతాపం తెలియజేశారు. ముకుల్‌రాయ్ రాజకీయంగా తన చిరకాల సన్నిహితుడని, రాజకీయ పోరాటాలను ఎదుర్కొన్న ధీశాలి అని మమతాబెనర్జీ అభివర్ణించారు. టీఎంసీ ఆవిర్భావం నుంచి తన జీవితాన్ని పార్టీకే అంకితం చేశారని, కేంద్ర మంత్రిగానూ సేవలందించారని గుర్తు చేసుకున్నారు. బెంగాల్ రాజకీయాల్లో ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు. పార్టీ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరైన ముకుల్ రాయ్ మృతితో బెంగాల్ రాజకీయ చరిత్రలో ఒక శకం ముగిసిందని టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీ అన్నారు. ముకుల్ రాయ్ కుటుంబసభ్యులకు సంతాపం తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు. ముకుల్ రాయ్ మృతి తనను విషాదంలో ముంచిందని బీజేపీ నేత సువేందు అధికారి సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. ముకుల్‌రాయ్ ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నట్టు పేర్కొన్నారు.

మోదీ సంతాపం : కేంద్ర మాజీ మంత్రి ముకుల్ రాయ్ మృతికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతాపం తెలిపారు. రాజకీయ అనుభవం, సమాజసేవ పరంగా ఆయన గుర్తుండిపోతారని అన్నారు. ముకుల్ రాయ్ కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. ఆయన ఆత్మకు శాంతికలగాలని కోరుకున్నారు.

ముకుల్‌రాయ్ జర్నీ.. : ముకుల్ రాయ్ యువజన కాంగ్రెస్ నేతగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. 2011 అసెంబ్లీ ఎన్నికల్లో మూడు దశాబ్దాల లెఫ్ట్ ఫ్రంట్ పాలనకు చరమగీతం పాడి, టీఎంసీని అధికారంలోకి తీసుకురావడంలో కీలక భూమిక వహించారు. 2009-2014 మధ్య కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వంలో రైల్వే శాఖ మంత్రిగా పనిచేశారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారంటూ ఆరేళ్ల పాటు టీఎంసీ సస్పెండ్ చేయడంతో 2017 అక్టోబర్‌లో ఆయన తన రాజ్యసభ సభ్యత్వానికి, టీఎంసీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసారు. అదే ఏడాది బీజేపీలో చేరి జాతీయ ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. 2021లో జరిగిన బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ టిక్కెట్‌పై గెలిచారు. అయితే ఆ తర్వాత టీఎంసీ గూటికి తిరిగొచ్చారు.

# ట్రంప్ ఇంటి పరిసరాల్లోకి తుపాకీతో ఎంట్రీ! యువకుడి కాల్చివేత



ఫ్లోరిడాలోని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నివాసం మార్-ఏ-లాగో ఎస్టేట్ పరిసరాల్లోకి చొరబడిన యువకుడు ఆదివారం సెక్యూరిటీ సిబ్బంది కాల్పుల్లో మరణించాడు. ఘటన జరిగిన సమయంలో ట్రంప్ అక్కడ లేరని సంబంధిత వర్గాలు తెలిపాయి. యువకుడి కాల్చివేతను యూఎస్ సీక్రెట్ సర్వీస్ విభాగం ప్రతినిధి ఆంథోనీ ఎక్స్ వేదికగా ధ్రువీకరించారు. నిందితుడు తుపాకీతో ట్రంప్ ఇంటి పరిసరాల్లోకి అక్రమంగా ప్రవేశించాడని అన్నారు. తుపాకీతో పాటు అతడి వద్ద ఇంధనం ఉన్న డబ్బా కూడా ఉందని తెలిపారు. ఈ ఘటనలో భద్రతా సిబ్బందికి ఎలాంటి అపాయం కలుగలేదని కూడా చెప్పారు యువకుడి ఉద్దేశం ఏమిటో, అతడు ట్రంప్ నివాస పరిసరాల్లోకి ఎందుకు చొరబడ్డాడో తెలుసుకునేందుకు ఎఫ్‌బీఐ దర్యాప్తు ప్రారంభించింది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వారాంతాల్లో మార్-ఏ-లాగో ఎస్టేట్‌లో బస చేసే విష యం తెలిసిందే. ట్రంప్‌పై గతంలో కూడా అనేక హత్యా యత్నాలు జరిగాయి. అధ్యక్షుడి హత్యాయత్నానికి ప్లాన్ చేసిన రయాన్ రూత్ అనే వ్యక్తికి ఈ నెల మొదట్లో కోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. 2024 సెప్టెంబర్‌లో ఫ్లోరిడాలోని గోల్ఫ్ కోర్స్‌లో ట్రంప్‌ను హత్య చేసేందుకు అతడు కుట్ర పన్నినట్టు అధికారులు అప్పట్లో కేసు నమోదు చేశారు. అంతకు రెండు నెలల ముందు మ్యాథ్యూ క్రుక్స్ అనే యువకుడు ఎన్నికల ర్యాలీలో ట్రంప్‌పై కాల్పులు జరిపిన విషయం తెలిసిందే.

తూటా ట్రంప్ చెవికి మాత్రమే తగు లుతూ వెళ్లడంతో ఆయనకు ప్రాణాపాయం తప్పింది. పోలీసుల కాల్పుల్లో క్రుక్స్ మరణించాడు. ఇక ర్యాలీకి హాజరైన ఓ వ్యక్తి ఈ ఘటనలో కన్నుమూశారు.

# స్నేహితుడికి సాయం చేయబోయి.. రూ.7కోట్ల సైబర్ నేరంలో చిక్కుకొని..



స్నేహితుడికి సాయం చేయబోయి.. 19 ఏళ్ల ఇంజినీరింగ్ విద్యార్థి రూ.7 కోట్ల సైబర్ నేరం (ఎఎవతీ ఎతీఅఎవ)లో చిక్కుకున్న ఘటన బెంగళూరులో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బెంగళూరులోని ఓ ప్రముఖ కళాశాలలో ఇంజినీరింగ్ చేస్తున్న 19 ఏళ్ల విద్యార్థికి నవంబరులో అతడి స్నేహితుడు ఆయుష్ ఫోన్ చేశాడు. బ్యాంకు ఖాతాలో తగినంత బ్యాలెన్స్ లేకపోవడం వల్ల తన ఖాతా బ్లాక్ అయ్యిందని.. కొద్ది రోజుల పాటు వినియోగించుకోవడానికి బ్యాంకు ఖాతాను ఇవ్వాలని విద్యార్థిని కోరాడు.

ఏడాదిగా అతడితో పరిచయం ఉండడంతో.. తన కర్ణాటక గ్రామీణ బ్యాంక్ పాస్‌బుక్, ఏటీఎం కార్డ్, నెట్ బ్యాంకింగ్ వివరాలు, ఖాతాకు లింక్ చేసి ఉన్న ఎయిర్‌టెల్ సిమ్ కార్డ్ వివరాలను విద్యార్థి తన స్నేహితుడు ఆయుష్‌కు పంపించాడు. ఫిబ్రవరి 20న కర్ణాటక గ్రామీణ బ్యాంక్ అధికారులు సదరు విద్యార్థిని సంప్రదించి అతడి ఖాతా నుంచి అక్రమ లావాదేవీలు జరిగినట్లు తెలిపారు. షెల్ కంపెనీ పేరుతో కేవలం రెండు రోజుల్లోనే సైబర్ నేరగాళ్లు విద్యార్థి ఖాతా నుంచి రూ.7 కోట్లను వివిధ ఖాతాలకు మళ్లించినట్లు అధికారులు పేర్కొన్నారు. రంగంలోకి దిగిన సైబర్ క్రైమ్ పోలీసులు ఈ వ్యవహారానికి సంబంధించి ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. విద్యార్థి స్నేహితుడు ఆయుష్ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఖాతా వివరాలను అతడు విదేశాల్లోని సైబర్ నేరగాళ్లకు విక్రయించినట్లు తెలిసింది. దీంతో వెంటనే సదరు ఖాతాను బ్లాక్ చేసినట్లు వెల్లడించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టామన్నారు.

# క్యూబాకు ఇంధన నౌకను పంపిన రష్యా



హవానా : అమెరికా విధించిన క్రూరమైన ఆంక్షల కారణంగా ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న క్యూబాకు రష్యా ఒక చమురు ట్యాంకర్‌ను పంపింది. సముద్ర నిఘా సంస్థ కెప్లర్ ప్రకారం, 'సీ హార్స్' నౌక 200,000 బ్యారెల్ల ఇంధనంతో బయలుదేరింది. ఈ నౌక మార్చి ప్రారంభంలో క్యూబాకు చేరుకుంటుంది. క్యూబా ప్రజలకు సంఘీభావం తెలిపిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, అమెరికా ఆంక్షలను అంగీకరించడానికి రష్యా సిద్ధంగా లేదని ప్రకటించారు. క్యూబా వైపు వెళ్తున్న తొమ్మిది ఇంధన నౌకలను అమెరికా స్వాధీనం చేసుకుంది. అయితే, రష్యా చమురు ట్యాంకర్‌ను అమెరికా స్వాధీనం చేసుకుంటుందా అని ప్రపంచం నిశితంగా పరిశీ లిస్తోంది. పది సంవత్సరాలలో క్యూబాకు ఇంధనం చేరని మొదటి నెల జనవరి. డిసెంబర్‌లో అందుకున్న చమురు కొన్ని వారాల్లో అయిపోతుందని అంతర్జాతీయ వాణిజ్య పరిశీలకులు అంచనా వేస్తున్నారు. వంట, రవాణా మరియు విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన ఇంధనం లేకుండా క్యూబా సంక్షోభంలో ఉంది. ఉపగ్రహ చిత్రాల ప్రకారం, క్యూబాలో రాత్రిపూట కాంతి పరిమాణం 50 శాతం వరకు తగ్గిందని అంతర్జాతీయ వార్తా సంస్థలు నివేదిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే రష్యా క్యూబాకు చమురు సరఫరా చేయడానికి ప్రయత్నిస్తోంది. వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో, అతని భార్య కిడ్నాప్ తర్వాత ట్రంప్ పరిపాలన క్యూబాకు చమురు రవాణాను నిలిపివేయాలని ఆదేశించింది. క్యూబాకు ఇంధనం సరఫరా చేసే దేశాలపై ప్రతీకార సుంకాలు విధిస్తామని బెదిరించిన తర్వాత మెక్సికో చమురు సరఫరాలను నిలిపివేసింది. వెనిజులా నుండి ఇంధనం లేకపోవడం, చమురు దిగుమతులు తగ్గడం ఆ దేశాన్ని సంక్షోభంలోకి నెట్టాయి.

# ఫిబ్రవరి 24 నుండి టారిఫ్‌ల నిలిపివేత





వాషింగ్టన్ : అంతర్జాతయ అత్యవసర ఆర్థిక అధికారాల (ఐఇఇపిఎ) చట్టం కింద విధించిన టారిఫ్‌ల వసూళ్లను మంగళవారం ఉదయం 12.01 గంటలకు (స్థానిక కాలమానం ప్రకారం 5.01గంటలకు) నిలిపివేస్తామని అమెరికా కస్టమ్స్ అండ్ బోర్డర్ సెక్యూరిటీ (సిబిపి) తెలిపింది. అధ్యక్షుడు ట్రంప్ విధించిన సుంకాలు చట్టవిరుద్ధమని అమెరికా సుప్రీం కోర్టు తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే. తీర్పు వెల్లడించిన మూడు రోజుల తర్వాత సిబిపి చర్యలకు సిద్ధమైంది. ట్రంప్ గతంలో ఐఇఇపిఎ సంబంధిత ఆదేశాలతో కూడిన అన్ని టారిఫ్ కోడ్‌లను మంగళవారం నాటికి డీ యాక్టివేట్ చేస్తామని ఏజెన్సీ తన కార్గోసిస్టమ్స్ మెసేజింగ్ సర్వీస్ (సిఎస్ఎంఎస్)లోని నౌకలకు ఆదివారం పంపిన సందేశంలో పేర్కొంది. అయితే తీర్పు వెలువడిన మూడు రోజుల వరకు పోర్టుల్లో సుంకా లను వసూలు చేయడం ఎందుకు కొనసాగిస్తు న్నారు అనే అంశంపై...

సిబిపి వివరణ ఇవ్వలేదు. సెక్షన్ 232 జాతీయ భద్రతా చట్టం, సెక్షన్ 301 అనైతిక వాణిజ్య విధానాలు చట్టం కింద ఉన్న వాటితో సహా, ట్రంప్ విధించిన ఏ ఇతర సుంకాల వసూళ్లను తీర్పు ప్రభావితం చేయదని సందేశంలో పేర్కొంది.

# ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దులో పాక్ దాడులు

**- పలువురు మృతి**



ఇస్లామాబాద్ : ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దులో ఉగ్రవాద స్థావరాలను లక్ష్యం చేసుకొని శనివారం అర్ధరాత్రి పాకిస్థాన్ వైమానిక దాడులు చేపట్టింది. అయితే నివాస ప్రాంతాలపైనా పాక్ దాడులకు పాల్పడిందని ఆఫ్ఘనిస్థాన్ ప్రభుత్వ సంబంధికులు తెలిపారు. ఈ ఘటనలో పలువురు మృతి చెందార న్నారు. ఇటీవల పాక్‌లో ఆత్మాహుతి దాడులు జరిగిన సంగతి తెలిసిందే. అందుకు ప్రతిగా పాక్ ఈ దాడులు చేపట్టినట్లు తెలుస్తోంది. నంగర్హార్, పాక్టికా ప్రావిన్స్‌లలో శనివారం అర్ధరాత్రి దాటాక ఈ దాడులు జరిగాయి. తమ పౌరుల నివాసాలపై పాకిస్థాన్ బాంబులతో దాడి చేసిందని, ఈ ఘటనలో డజన్ల కొద్దీ చనిపోయారని అఫ్ఘాన్ ప్రభుత్వ ప్రతినిధి జబిహుల్లా ముజాహిద్ చెప్పారు. గాయపడిన వారిలో మహిళలు, చిన్నారులు ఉన్నారని తెలిపారు. ఈ దాడి ఘటనను పాకిస్తాన్ ధ్రువీకరించింది. నిఘా సమాచారం ఆధారంగా ఏడు ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేపట్టినట్లు పాక్ సమాచారశాఖ మంత్రి తరూర్ ఎక్స్‌లో పోస్టు చేశారు. పాకిస్థానీ తాలిబాన్, దాని అనుబంధ సంస్థలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా ఐసిస్ అనుబంధ గ్రూప్‌పై సైతం దాడి చేసినట్లు తరూర్ పేర్కొన్నారు. ఇటీవల ఇస్లామాబాద్‌లో మసీద్‌లో జరిగిన ఆత్మాహుతి దాడిని తామే చేసినట్లు ఐసిస్ ప్రకటించుకుంది. నాటి ఘటనలో 31 మంది పాక్ పౌరులు మతి చెందగా, 161 మంది గాయపడ్డారు.

# వారు స్టాలిన్ నేతృత్వాన్ని కోరుతున్నారు 'ఇండియా' నాయకత్వంపై ఉదయనిధి



చెన్నై : విపక్ష 'ఇండియా' కూటమిలో నాయకత్వ మార్పుపై గతకొంత కాలంగా చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నాయకత్వ రేసులో డీఎంకే సైతం చేరింది. తాజాగా తమిళనాడులో జరిగిన ఓ సమావేశంలో పాల్గొన్న ఆ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి ఉదయనిధి స్టాలిన్ తన మనసు లోని మాటను బయట పెట్టారు. రాజకీయాలు, పరిపాలన వంటి విషయాల్లో తన తండ్రి, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌ను ఇతర నేతలు ఆదర్శంగా తీసుకుంటు న్నారన్నారు. ఇండియా కూటమికి నాయకత్వం వహించాలని పలు రాష్ట్రాల ప్రతిపక్ష నేతలు ఆయనను కోరుతున్నారని పేర్కొన్నారు. భాజపాకు వ్యతిరేకంగా ఇండియా కూటమి చేస్తున్న పోరాటానికి స్టాలిన్ నాయకత్వం వహించాలని తాము కూడా కోరుకుంటు న్నామన్నారు. త్వరలో జరగనున్న తమిళనాడు ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్-డీఎంకే మధ్య సీట్ల పంపకాలపై చర్చలు జరుగుతున్నాయి. ఉదయనిధి కూటమి నాయకత్వ మార్పు అంశాన్ని లేవనెత్తడం గమనార్హం.

# మలేషియాలో భారీ భూకంపం

**- 7.1 తీవ్రతగా నమోదు**



కౌలాలంపూర్ : మలేషియాలో భారీ భూకంపం సంభవించింది. బోర్నియో ద్వీపంలోని సబా రాష్ట్ర తీరంలో 7.1 తీవ్రతతో భూకంపం సంభవించిందని అమెరికా భూకంప శాస్త్రవేత్తలు తెలిపారు. భూకంప కేంద్రం కోటా కినాబాలు తీరప్రాంతానికి ఈశాన్యంగా సుమారు 100 కిలోమీటర్ల దూరంలో, 619.8 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు అమెరికా జియోలాజికల్ సర్వే తెలిపింది. ఈ భూకంపం తెల్లవారు జామున 12.57 గంటలకు సంభవించింది. ప్రస్తుతం ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం గురించి ఎటువంటి నివేదికలు లేవని అధికారులు తెలిపారు. సునామీ హెచ్చరిక జారీ చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. మలేషియా వాతావరణ శాఖ పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలిపింది. సబా పశ్చిమ తీరంలో మరియు సారవాక్ రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో భూకంపం సంభవించినట్లు సమాచారం. సోమవారం తెల్లవారుజామున సింగపూర్‌లో కూడా భూకంపం సంభవించిందని కొంతమంది నివాసితులు సోషల్ మీడియాలో పేర్కొన్నారు. అధికారులు పరిస్థితిపై అప్రమత్తంగా ఉన్నట్లు తెలిపారు.

# ట్రంప్ అన్ని దేశాలకు సమాన ప్రాధాన్యతనివ్వాలి

**బ్రెజిల్ అధ్యక్షుడు**



న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అన్ని దేశాలకు సమాన ప్రాధాన్యతనివ్వాలని బ్రెజిల్ అధ్యక్షుడు లూలా ద సిల్వా పేర్కొన్నారు. టారిఫ్‌లు చెల్లవంటూ అమెరికా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత కూడా ట్రంప్ ప్రపంచ దేశాలపై 15శాతం టారిఫ్‌లు విధిస్తున్నట్లు ప్రకటించిన అనంతరం లూలా ఈ వ్యాఖ్యలు చేశారు. ఎఐ సదస్సులో పాల్గనేందుకు లూలా బుధవారం భారత్ చేరుకున్న సంగతి తెలిసిందే. ఆదివారం ఆయన న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. "మేము కొత్త ప్రచ్ఛన్నయుద్ధాన్ని కోరుకోవడం లేదని అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కి నేను చెప్పాలనుకుంటున్నాను. మరే ఇతర దేశంలోనూ జోక్యం చేసుకోవాలని కోరుకోవడం లేదు. అన్ని దేశాలను సమానంగా చూడాలని కోరుకుంటున్నాము" అని అన్నారు. మరో దేశానికి చెందిన సుప్రీంకోర్టు నిర్ణయంపై తాను స్పందించనని, అయితే అమెరికాతో బ్రెజిల్ సంబంధాలు త్వరలో సాధారణ స్థితికి చేరుకుంటాయని ఆశిస్తున్నానని అన్నారు. ట్రంప్‌తో సమావేశం కోసం బ్రెజిల్ అధ్యక్షుడు వచ్చేనెల అమెరికా వెళ్లే అవకాశం ఉంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ చర్చల తర్వాత బ్రెజిల్-అమెరికా సంబం ధాలు సాధారణ స్థితికి చేరుకుంటాయని తాను విశ్వసిస్తున్నానని అన్నారు. బ్రెజిల్ శాంతియుతంగా జీవించడం, ఉద్యోగాలను సృష్టించడం మరియు తమ ప్రజల జీవితాలను మెరుగుపరచాలని కోరుకుంటున్నామని అన్నారు. ప్రపంచం సంక్షోభాలను కోరుకోవడం లేదని, శాంతి కోరుకుంటుదని అన్నారు.

# ఈయూ సైనిక దళాలపై ఉగ్ర ముద్ర

టెహ్రాన్: పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్న వేళ ఇరాన్ సంచలన నిర్ణయం తీసుకుంది. తమ దేశ సైనిక విభాగమైన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్‌జీసీ)ను ఉగ్రవాద సంస్థగా గుర్తించిన యూరోపియన్ యూనియన్ (ఈయూ)కు అదే రీతిలో బదులిచ్చింది. ఈయూ సభ్య దేశాలకు చెందిన నౌకాదళం, వాయుసేనలను ఉగ్రవాద సంస్థలుగా ప్రకటించింది. ఈ మేరకు ఇరాన్ విదేశాంగ శాఖ అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఐక్యరాజ్యసమితి చార్టర్, అంతర్జాతీయ చట్టాల ప్రాథమిక సూత్రాలకు వ్యతిరేకంగా ఈయూ వ్యవహరిస్తోందని మండిపడింది. ఈయూ సభ్య దేశాలు తమ సైనిక దళమైన ఐఆర్‌జీసీని ఉగ్రవాద జాబితాలో చేర్చడాన్ని చట్టవిరుద్ధమైనదిగా, ద్వంద్వ ప్రమాణాలతో కూడినదిగా ఇరాన్ అభివర్ణించింది.



## స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో

# మూడు బ్యాటరీ స్వచ్ఛరథాలు ప్రారంభం

### జెండా ఊపి వాహనాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్





**విశాఖపట్నం, నేటి మనదేశమ్ ప్రతినిధి, ఫిబ్రవరి 23 :** జిల్లాలోని భీమిలి మండలం తాటితూరు, ఆనందపురం మండలం ఎల్.వి.పాలెం, పెందుర్తి మండలం ఎస్.ఆర్.పురం గ్రామ పంచాయతీలకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సమకూర్చిన మూడు బ్యాటరీ స్వచ్ఛ రథాలను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సోమవారం ఉదయం కలెక్టరేట్ ప్రాంగణంలో జెండా ఊపి ప్రారంభించారు. ప్రతి ఈ-ఆటో విలువ రూ.1.40 లక్షలుగా ఉండగా, గ్రామాల్లో ఘన వ్యర్థాల సేకరణ, పారిశుద్ధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు ఇవి ఉపయోగపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇచ్చే దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగానే ఈ వాహనాలను అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం సంబంధిత స్వచ్ఛ రథాల తాళాలను ఆయా గ్రామ పంచాయతీ సెక్రటరీలకు ఆయన చేతుల మీదుగా అందజేశారు. గ్రామస్థులు పరిశుభ్రత పరిరక్షణలో భాగస్వాములు కావాలని, చెత్తను తడి-పొడి వ్యర్థాలుగా వేరు చేసి ఇవ్వాలని ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ఎం.వి.ఎ. శ్రీనివాసరావు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఎస్.ఈ. ఏఎస్. రామస్వామి, పంచాయతీ రాజ్ డి.ఈ. సత్యనారాయణ, ఏపీడీ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## జివిఎంసి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" లో 140 వినతులు

### - జివిఎంసి కమిషనరు కేతన్‌గార్గ్



**విశాఖపట్నం, ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (ప్ర+వా) కార్యక్రమంలో జీవీఎంసీ లో అన్ని విభాగాలకు కలిపి 140 వినతులు వచ్చాయని జివిఎంసి కమిషనరు కేతన్ గార్గ్ పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం పాత సమావేశ మందిరం లో అదనపు కమిషనర్లు డి.వి.రమణమూర్తి, ఎస్.ఎస్.వర్మ లతో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 140 అర్జీలు / ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా భీమిలి జోన్ కు 01, మధురవాడ జోన్ కు 28, ఈస్ట్ జోన్ కు 26, వెస్ట్ జోన్ కు 05, నార్త్ జోనుకు 08, సౌత్ జోన్ కు 13, పెందుర్తి జోన్ కు 10, అగనంపూడి జోన్ కు 04, గాజువాక జోన్ కు 11, అనకాపల్లి జోన్ కు 01, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 33 ఫిర్యాదులు అందాయని తెలిపారు. జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ & అకౌంట్సు విభాగమునకు 19, రెవెన్యూ విభాగమునకు 13, ప్రజారోగ్య విభాగమునకు 05, పట్టణ ప్రణాళిక విభాగమునకు 72, ఇంజినీరింగు విభాగమునకు 25, మొక్కల విభాగమునకు 04, యుసిడి విభాగమునకు 02 కలిపి మొత్తంగా 140 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం కమిషనర్ అందరు జోనల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ఫిర్యాదులను అదే రోజు వెంటనే పరిశీలిస్తూ, సంబంధిత ఫిర్యాదు దారులతో సంప్రదించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ అదే రోజు చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను, జోనల్ కమీషనర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనరు పి.నల్లనయ్య, ప్రధాన ఇంజనీర్ పి వి సత్యనారాయణ రాజు,వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి నరేష్ కుమార్, సిసిపి ఏ.ప్రభాకర రావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి వాసుదేవ రెడ్డి,డిసిఆర్ ఎస్.శ్రీనివాసరావు, కార్యదర్శి బి.వి.రమణ, ఎడిహెచ్ వాసుకి, స్పోర్ట్స్ డైరెక్టర్ ఇ.ఎ.రాజు, పర్యవేక్షక ఇంజనీర్లు, డిసిపి లు, ఏసిపి లు, యు సి డి ప్రాజెక్ట్ ఆఫీసర్ పి. ప్రసన్న వాణి, డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ శాంతి కుమారి, ఎస్టేట్ ఆఫీసర్ పి.సన్యాసినాయుడు, బయాలజిస్ట్, తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో ఆపరేషన్స్ లంగ్స్ 3.0 ప్రారంభం

### - సెల్లార్ లలో ఆక్రమణల తొలగింపు - జీవీఎంసీ ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఎ.ప్రభాకర్ రావు





**విశాఖపట్నం, ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్) :** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ లో పలు జోన్ల పరిధిలో ఆపరేషన్ లంగ్స్ 3.0 లో భాగంగా సెల్లార్ / స్టిల్ట్ ఫ్లోర్‌లలో ఆక్రమించిన 7 ఆక్రమణలను సోమవారం తొలగించడం జరిగిందని జీవీఎంసీ ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఎ.ప్రభాకర్ రావు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. మహా విశాఖ నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు నగర పరిధిలో ప్రజలు, వాహనదారులు రోడ్లపై, ఫుట్ పాత్ లపై, బహిరంగ ప్రదేశాలలో వారి వారి వాహనాలను పార్కింగ్ చేస్తున్నందు వలన రోడ్లు ఇరుకునకు గురై ట్రాఫిక్ నకు అంతరాయం కలుగుతున్నందున ప్రజలు, వాహనదారుల ఇబ్బందులకు గురవుతున్నారని, వారి సౌకర్యార్థం వాణిజ్య సముదాయాలు, పలు అపార్ట్మెంట్ లలో సెల్లార్ / స్టిల్ట్ ఫ్లోర్‌లను పూర్తిగా కేవలం వాహనాలు నిలుపుకొనే సౌకర్యార్థం ఏర్పాటు చేయాలనే దృఢ సంకల్పంతో ఆపరేషన్ లంగ్స్ 3.0 నేడు ప్రారంభించి నాలుగు జోనులలో 7 సెల్లార్ / స్టిల్ట్ ఫ్లోర్‌ల ఆక్రమణలను జివిఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది పోలీస్ వారి సహకారంతో తొలగించడం జరిగిందని ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి తెలిపారు. ఆపరేషన్ లంగ్స్ 3.0 లో భాగంగా సౌత్ జోనులో 31వ వార్డు డాబాగార్డెన్స్ లో ఒక కమర్షియల్ షాప్, ఈస్ట్ జోనులో 17వ వార్డు యం.వి.పి. కాలనీ, సెక్టార్-Iలో ఒక కమర్షియల్ షాప్, వెస్ట్ జోనులో 90వ వార్డు గవరవీధిలో రెండు విజిటబుల్ షాప్, 91వ వార్డు లో బుచ్చిరాజుపాలెం మెయిన్ రోడ్ వద్ద క్లోజేడ్ గ్రిల్స్ ను, 66 వ వార్డు గాజువాక మెయిన్ రోడ్డు నందు రెండు ఆక్రమణలు లక్కీ షాపింగ్ మాల్ వద్ద తాత్కాలిక టైలరింగ్ షాప్, జిబిఆర్ షాపింగ్ మాల్ వద్ద షట్టర్ మరియు గోడలను తొలగించడం జరుగిందని చీఫ్ సిటీ ప్లానర్ తెలిపారు. నగరం లో ఆపరేషన్ లంగ్స్ 3.0 లో లో భాగంగా సెల్లార్ / స్టిల్ట్ ఫ్లోర్‌ల ఆక్రమణలను తొలగించడం జరుగుచున్నందున, ఇప్పటికే పలు సెల్లార్/స్టిల్ట్ ఫ్లోర్‌లలో పార్కింగ్ కోసం కాకుండా వ్యాపారాలు నిర్వహిస్తున్న దుకాణాలను వెంటనే స్వచందంగా ఆక్రమణదారులు తొలగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా జోనుల సహాయక ప్రణాళిక అధికారులు, ప్రణాళిక విభాగం సిబ్బంది, సచివాలయం సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పీజీఆర్ఎస్ వినతులకు సకాలంలో నాణ్యమైన పరిష్కారం చూపాలి

### - జిల్లా అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్
### - రెవెన్యూ క్లినిక్ కు 115, సాధారణ పీజీఆర్ఎస్ కు 197 వినతులు



**విశాఖపట్నం, నేటి మనదేశమ్ ప్రతినిధి, ఫిబ్రవరి 23 :** పీజీఆర్ఎస్ వేదికగా అందిన ప్రతి వినతిని గడువులోగా పరిశీలించి, నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. కేవలం సమాధానం ఇచ్చినట్లుగా కాకుండా, సమస్య మూలకారణాలను గుర్తించి శాశ్వత పరిష్కారంపై దృష్టి సారించాలని సూచించారు. పలు అంశాలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. విశాఖపట్నం కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరితో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ వేదిక అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రత్యేకంగా భూమి వివాదాలు, పింఛన్లు, రేషన్, గృహ నిర్మాణాలు, సామాజిక భద్రతా పథకాలకు సంబంధించిన ఫిర్యాదులను ప్రాధాన్యంగా తీసుకుని వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న వినతులపై వారానికోసారి సమీక్ష నిర్వహించి పురోగతిని తెలియజేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. అధికారులు ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ప్రతి దరఖాస్తుదారునికి వారి సమస్యపై స్పష్టమైన సమాచారం అందించాలన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.సోమవారం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన పీజీఆర్ఎస్ లో వివిధ సమస్యలపై ప్రజలు 312 వినతులు సమర్పించారు. వాటిలో రెవెన్యూ విభాగానికి సంబంధించి 115, జీవీఎంసీకి సంబంధించి 84, పోలీస్ శాఖకు చెందినవి 17, ఇతర శాఖలకు చెందినవి 96 ఉన్నాయి. కలెక్టర్, జేసీలతో పాటు ఇన్చార్జి డీఆర్వో సత్తిబాబు, ఏడీసీ సత్యవేణి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

## డిజిటల్ యుగంలో పేరెంటింగ్ పై

# గీతంలో అవగాహన కార్యక్రమం



**సాగర్‌నగర్, ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్) :**గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గీతం ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో "ఎంపవరింగ్ ఉమెన్ పేరెంటింగ్ ఇన్ ఎ డిజిటల్ వరల్డ్" అనే అంశంపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ శిశు మానసిక వైద్య నిపుణుడు 40 సంవత్సరాలకు పైగా శిశు మానసిక ఆరోగ్య రంగంలో అనుభవం కలిగిన డాక్టర్ శేఖర్ శశిధర్ ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. తల్లిదండ్రులు పిల్లలతో భావోద్వేగపూర్వక సంబంధం పెంపొందించుకుంటే వారి మొబైల్ స్క్రీన్ టైమ్‌ను తగ్గించవచ్చునని ఆయన పేర్కొన్నారు. పిల్లలు పై కఠిన నియంత్రణలు విధించడం కంటే స్కీన్ టైమ్‌కు బదులుగా ఇతర సృజనాత్మక కార్యకలాపాలను అలవాటు చేయాలని ఆయన సూచించారు. బయట క్రీడలు, సరైన నిద్ర, కుటుంబ సభ్యులతో మరియు స్నేహితులతో పరస్పర సంబంధాలు చదువులు, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలు పిల్లల సమగ్ర ఆరోగ్యానికి అభివృద్ధికి ఎంతో అవసరమని తెలిపారు. నిపుణులు సూచనలు ప్రకారం : 2 సంవత్సరాల లోపు పిల్లలకు ఎలాంటి స్క్రీన్ పరి చయం ఇవ్వకూడదు, 24-59 నెలల పిల్లలకు రోజుకు గరిష్ఠంగా ఒక గంటపాటు, అదీ తల్లిదండ్రుల పర్యవేక్షణలో మాత్రమే స్క్రీన్ టైమ్ ఇవ్వాలి. 7-12 సవంత్సరాల పిల్లలకు రోజుకు రెండు గంటలకు లోపుగా మాత్రమే స్క్రీన్ వినియోగం ఉండాలని ఆయన తెలిపారు. పిల్లలతో గౌరవప్రదమైన భాషలో మాట్లాడి, వారి భావోధ్వాగాలను గౌరవిస్తూ, నిరంతర స్క్రీన్ వినియోగం వల్ల జరిగే నష్టాల పై అవగాహన కల్పించాలని సూచించారు. మూడు సంవత్సరాల వయస్సు నుంచే పిల్లలలో గ్రహించే శక్తి ఉంటుందని ఈ కారణంగా ఆట పాటల వంటి ఇతర వ్యాపకాలపై దృష్టి మరలేటట్లు చూడాలాని ఆయన సూచించారు. కార్యక్రమానికి గీతం మహిళా సాధికారిక విభాగం అధ్యక్షురాలు డాక్టర్ టి.తళ్లూరి మాధవి అధ్యక్షత వహించగా డాక్టర్ నివేధిత, డాక్టర్ స్వాతి చిక్కాల సంధానకర్తలుగా వ్యవహరించారు.

# టిడ్కో లే అవుట్ల పురోగతిపై సమీక్ష

### - ఉగాది నాటికి టిడ్కో ఇల్లు లబ్ధిదారులకు అందించేందుకు సర్వం సిద్ధం చేయండి
### - టిడ్కో మేనేజింగ్ డైరెక్టర్ బి.సునీల్ కుమార్ రెడ్డి.



**విశాఖపట్నం, ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్) :** నగరంలో పేద, మధ్య తరగతి వారికి ప్రభుత్వం అందించే టిడ్కో గృహాల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేసి లబ్ధిదారులకు ఉగాది నాటికి అందించేందుకు చర్యలు చేపట్టాలని టిడ్కో మేనేజింగ్ డైరెక్టర్ బి.సునీల్ కుమార్ రెడ్డి జీవీఎంసీ, టిడ్కో అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో టిడ్కో గృహాల పురోగతిపై జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, అదనపు కమిషనర్ పి ఎమ్.సత్యవేణి ఇతర అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా టిడ్కో మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ నగరంలో పేద మధ్యతరగతి వారికి ప్రభుత్వం అందించే టిడ్కో గృహాల నిర్మాణ పనులను వేగవంతం చేసి ఉగాది నాటికి మేళా నిర్వహించి లబ్ధిదారులకు అందించేందుకు సర్వం సిద్ధం చేయాలని జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. నగరంలో 36 లే అవుట్ లలో ఇప్పటికే 16 లేఔట్ ల లో 7344 టిడ్కో గృహాలు లబ్ధిదారులకు అందజేయడమైనదని, మిగిలిన పలు లేఔట్లలో టిడ్కో గృహాలు ఉగాది నాటికి పూర్తి చేసి లబ్ధిదారులకు అందించేందుకు సర్వం సిద్ధం చేయలన్నారు. టిడ్కో గృహాలు, లే అవుట్లలో నిర్మాణాలలో లోటుపాట్లను, అడ్డంకులను జోనల్ కమిషనర్లు, ఏపీడీలు ద్వారా అడిగి తెలుసుకున్నారు. బ్యాంకర్లు, ప్రైవేట్ ఫైనాన్స్ ఏజెన్సీలు, కాంట్రాక్టర్లు టిడ్కో గృహాల నిర్మాణంలో అవసరమైన ప్రత్యేక కార్యచరణ త్వరితగతిన చేపట్టి ఉగాది నాటికి లబ్ధిదారులకు ఇల్లు అందించేందుకు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. బ్యాంకర్లు ప్రత్యేకంగా లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేసేందుకు సహకరించాలన్నారు. కొన్ని లేఔట్లలో తలెత్తిన సమస్యలు, అడ్డంకులను పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని జోనల్ కమిషనర్లకు ఆయన తెలిపారు. అలాగే రద్దయిన టిడ్కో గృహా లకు సంబంధించిన లబ్దిదారులు చెల్లించిన సొమ్ములను వాపసు ఇచ్చేందుకు నివేదిక సిద్ధం చేయా లని అధికారులకు సూచించారు. నిర్మాణంలోనున్న టిడ్కో ఇళ్ళకు మౌలిక వసతుల




కల్పన విషయంలో ఏదైనా సమస్యలు ఉంటే నివేదిక రూపంలో జివిఎంసి కమిషనర్ కు అందజేసినట్లయితే వాటిని వెంటనే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ టిడ్కో గృహాలు లే అవుట్ లోని సమస్యలు ,అడ్డంకులు, ఇతర మౌలిక సదుపాయాలు వెంటనే తెలియపరచాలని జోన్ల కమిషనర్లను ఆదేశించారు. టిడ్కో గృహాలను మేళాలో లబ్ధిదారులకు అందజేసేందుకు మార్చి మొదటి వారం నాటికే సర్వం సిద్ధం చేయాలని, ఆ దిశగా జోనల్ కమిషనర్లు ప్రత్యేక సమయం కేటాయించి సంబంధిత లేఔట్లను త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. లబ్ధిదారులు రుణాలను మంజూరు చేసేందుకు బ్యాంకర్లతో నిత్యం సమీక్షలు నిర్వహించి లబ్ధిదారులకు రుణాలు త్వరితగతిన మంజూరు అయ్యేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలన్నారు. టిడ్కో ఇంజనీర్లు, జోనల్ కమీషనర్లు, మెప్మా సిబ్బంది, యుసిడి ఎపిడిలు సంయుక్త కార్యాచరణ చేపట్టి ఉగాది నాటికి మేళా లో లబ్ధిదారులకు టిడ్కో ఇళ్ళను అందజేసేందుకు సంసిద్ధం కావాలన్నారు.ఈ కార్యక్రమంలో టిడ్కో ఇంజనీర్లు, జోనల్ కమీషనర్లు, మెప్మా సిబ్బంది, యుసిడి ఎపిడిలు, పలు బ్యాంకుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and owned by K.S. Ranga Sayi and published from 8-272/9/2, VUDA Colony, Gopalapatnam, Visakhapatnam - 530027 (A.P.) Printed at SKYLINE PRESS, D.N`•.8-272/9/2, VUDA Colony, Gopalapatnam, Visakhapatnam - 530027. (A.P) Ph: 0891-2531616, Email: netimanadesamvizag16@gmail.com